PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 80, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 10 - మే - 2026 , వెల రూ.5/-

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..
## ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

- ప్రభుత్వం పంట కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోంది
- రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదు
- 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి


2

## పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రికి
## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు..

- పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారు
- 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలి



అమరావతి: పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

### 'జెయింట్ కిల్లర్'కు సీఎం కుర్చీ..
### సువేందు అధికారిని బీజేపీ ఎందుకు ఎంచుకుందంటే?

మమతా బెనర్జీని ఓడించిన 'జెయింట్ కిల్లర్'గా ఆయనకున్న ఇమేజ్‌కు పెద్దపీట


2లో

ప్రభావశీలమైన మహిశ్య ఓబీసీ వర్గానికి చెందిన నేతను ఎంపిక చేసి కుల సమీకరణాల్లో పైచేయి

దూకుడైన హిందూత్వంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీకి బలమైన పునాదులు వేయడమే లక్ష్యం

### భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం


2

## సువేందు అధికారి అనే నేను..

### పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల సమక్షంలో ఈ ఘట్టం జరిగింది. సువెందు అధికారి క్యాబినెట్‌లో మంత్రులుగా ఎమ్మెల్యేలు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తానియా, క్షుదీరం తుడు,


2

## “హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా
## తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

- బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది
- పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం”
- “రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం



హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ మొత్తంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఆధునీకరణ, నగరీకరణతో సమీప భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, వాటిని అధిగమించడానికి ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి గారు సమావేశంలో సవివరంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ఇతర సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్


2లో

'తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు.

ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు

### ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ


2లో

- వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం
- ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు
- 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదన

## వివాహ వేడుకకు హాజరై..

### ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి లోకేశ్



ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు వేమూరు రవికుమార్ కుమారుడి వివాహ వేడుక

వధూవరులు కిరణ్, పుష్పలతలను ఆశీర్వదించిన మంత్రి

అంతకుముందు ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శనివారం విజయవాడలో పర్యటించారు. ఏపీ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్టీ) సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరు రవికుమార్ కుమారుడి వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఇంద్రకీలాద్రికి చేరుకున్న మంత్రి లోకేశ్, కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు సంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేదపండితులు లోకేశ్ ను వేదాశీర్వచనాలతో దీవించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇంద్రకీలాద్రి దేవస్థానంలోనే జరిగిన డాక్టర్ వేమూరు రవికుమార్ కుమారుడు కిరణ్ వివాహ మహోత్సవానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. నూతన వధూవరులు కిరణ్, పుష్పలతలను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### టీమిండియా టీ20 కెప్టెన్సీకి గండం.. సూర్య స్థానంలో సంజూ శాంసన్?


2లో

- ★ టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ భవిష్యత్తు అగమ్యగోచరం
- ★ సూర్య స్థానం కోసం సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్ మధ్య తీవ్ర పోటీ
- ★ ఐపీఎల్ ఫామ్ ఆధారంగా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు ఆటగాళ్ల ఎంపిక
- ★ జట్టులో నిలకడగా ఉండటం సంజూకు ప్లస్ పాయింట్‌గా మారిన వైనం
- ★ శ్రేయస్ అయ్యర్ చాలాకాలంగా టీ20 జట్టుకు దూరంగా ఉండటం ప్రతికూలాంశం

ఢిల్లీ: టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రోజులు దగ్గరపడినట్టే కనిపిస్తున్నాయి. ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు

### టీవీకే సర్కార్ ఏర్పాటుపై ట్విస్ట్.. పళనిస్వామి సంచలన పోస్ట్


2లో

చెన్నై: తమిళనాడు రాజకీయాలు సస్పెన్స్ థ్రిల్లర్‌ని తలపిస్తున్నాయి. ఇప్పటికి మద్దతు లెక్కలు తేలలేదు. విజయ్ ప్రమాణ స్వీకారంపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే నేత పళనిస్వామి పోస్ట్ వైరల్‌గా మారింది. ఆ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ.. పళనిస్వామి కీలక పోస్ట్‌తో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీకి అభినందనలు అంటూ ఎడప్పాడి పళనిస్వామి ట్వీట్ చేశారు.

### డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు.. వీసీకే డిమాండ్!

తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ


2లో

విజయ్ పార్టీకి మద్దతివ్వాలంటే డిప్యూటీ సీఎం పదవి కావాలన్న వీసీకే

రెండు మంత్రి పదవులు కూడా కావాలని పట్టుబడుతున్న తిరుమావళవన్

మెజారిటీకి కాస్త దూరంలో నిలిచిపోయిన విజయ్ పార్టీ టీవీకే

## టీవీకే సర్కార్ ఏర్పాటుపై ట్విస్ట్.. పళనిస్వామి సంచలన పోస్ట్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పార్టీకి అభినందనలు అంటూ ఎడప్పాడి పళనిస్వామి ట్వీట్ చేశారు. దీంతో విజయ్‌తో వీసీకే పొత్తు ఖాయమైందంటూ ప్రచారం జరుగుతోంది. తమిళనాడు ఎన్నికల తర్వాత ప్రతిష్టంభన ఒక కొలిక్కి వస్తున్నట్లు కనిపిస్తున్న తరుణంలో పళనిస్వామి వ్యూహాత్మక పోస్ట్ కొత్త చర్చకు దారితీసింది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విజయ్‌కు అవసరమైన మద్దతు లభించిందా? అనే కోణంలో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఏ పార్టీ పేరునూ నేరుగా ప్రస్తావించకుండానే.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న పార్టీకి పళనిస్వామి అభినందనలు తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తమిళ రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారాయి. మొత్తం 234 స్థానాలు ఉన్న తమిళనాడు అసెంబ్లీలో మెజారిటీ మార్కు 118. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 107 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, స్పష్టమైన మెజారిటీకి కొద్దిగా దూరంలో నిలిచింది. ఈ ఉత్కంఠభరిత వాతావరణంలో ఈపీఎస్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను నివారించడానికి.. అలాగే బీజేపీ పరోక్ష జోక్యాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ పార్టీలు ఇప్పటికే విజయ్‌కు మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు అందరి దృష్టి తోల్ తిరుమావళవన్ నేతృత్వంలోని వీసీకే (విడుతలై చిరుతైగల్ కట్చి) పార్టీపై పడింది. ఆ పార్టీ తీసుకునే నిర్ణయమే విజయ్ మెజారిటీ మార్కును దాటడానికి అత్యంత కీలకం కానుంది. తెరవెనుక విజయ్‌కు అవసరమైన పూర్తి మద్దతు లభించిందనే బలమైన నమ్మకం విపక్ష కూటమిలో వ్యక్తమవుతోందని.. అందుకే పళనిస్వామి ఈ తరహా వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గత రెండు రోజులుగా తమిళనాడు ప్రభుత్వం ఏర్పాటుపై తీవ్ర సస్పెన్స్ కొనసాగుతోంది. వీసీకే పార్టీ తన తుది నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

## డిప్యూటీ సీఎం పదవి ఇస్తేనే విజయ్‌కి మద్దతు.. వీసీకే డిమాండ్!

ఢిల్లీ: తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ ఇంకా తొలగిపోలేదు. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి మద్దతివ్వడానికి విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) కీలకమైన డిమాండ్లను ముందుకు తెచ్చింది. ప్రభుత్వ ఏర్పాటులో తమకు ఉప ముఖ్యమంత్రి పదవి కేటాయించాలని వీసీకే అధినేత తోల్ తిరుమావళవన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. శుక్రవారం పార్టీ అధినేత అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి వర్చువల్ సమావేశంలో ఈ మేరకు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తిరుమావళవన్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు, పార్టీ తరఫున గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో స్థానం కల్పించాలని వీసీకే డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 23న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వీసీకే రెండు స్థానాల్లో విజయం సాధించింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో 108 సీట్లు గెలుచుకున్న టీవీకే, అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి మరికొంత మద్దతు అవసరం కావడంతో వీసీకే కీలకంగా మారింది. మరోవైపు, రెండు నియోజకవర్గాల్లో గెలిచిన విజయ్, చెన్నైలోని పెరంబూర్ స్థానాన్ని అట్టిపెట్టుకుని, తిరుచిరాపల్లి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసే అవకాశం ఉంది. అక్కడ జరిగే ఉప ఎన్నికలో తిరుమావళవన్ పోటీ చేయవచ్చనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. పదవులతో పాటు, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుల హత్యల విచారణ కమిషన్లను కొనసాగించాలని, ప్రభుత్వ ఉద్యోగ పదోన్నతుల్లో దళితులకు రిజర్వేషన్లు అమలు చేయాలని వీసీకే కోరుతోంది. ఈ పరిణామాల మధ్య, తిరుమావళవన్ నిన్న రాత్రి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌తో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తించింది.

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..
# ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

సిద్దిపేట, : అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టీమిండియా టీ20 కెప్టెన్సీకి గండం..
## సూర్య స్థానంలో సంజూ శాంసన్?



ఢిల్లీ: టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రోజులు దగ్గరపడినట్టే కనిపిస్తున్నాయి. ఆయన స్థానాన్ని భర్తీ చేసేందుకు కొత్త ఆటగాళ్ల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో సూర్య పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతుండటంతో అతని కెప్టెన్సీపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్ పేర్లు తదుపరి కెప్టెన్సీ రేసులో ముందున్నాయి. భారత జట్టు జూన్, జులై నెలల్లో ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు వెళ్లనుంది. ఈ పర్యటనల కోసం జట్టు ఎంపిక పూర్తిగా ఐపీఎల్ ప్రదర్శనపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సీజన్‌లో సూర్యకుమార్ పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతుండగా, శ్రేయస్ అయ్యర్, సంజూ శాంసన్ ఇద్దరూ టాప్ రన్ స్కోరర్లుగా రాణిస్తున్నారు. ఎన్డీటీవీ తన కథనంలో శ్రేయస్ అయ్యర్‌ను తదుపరి కెప్టెన్‌గా బీసీసీఐ పరిశీలిస్తోందని పేర్కొనగా, తాజాగా సంజూ శాంసన్ కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరిన సంజూ, అద్భుతమైన ఫామ్‌తో ఆకట్టుకుంటున్నాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం కూడా అతనికి కలిసొచ్చే అంశం. దైనిక్ జాగరణ్ కథనం ప్రకారం కెప్టెన్సీ రేసులో సంజూ శాంసన్‌కు కొన్ని అంశాలు అనుకూలంగా ఉన్నాయి. ముఖ్యంగా 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన నాటి నుంచి సంజూ భారత జట్టులో నిలకడగా కొనసాగుతున్నాడు. ఈ ఏడాది ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 62 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో 3 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలతో 1,399 పరుగులు చేసి తనను తాను నిరూపించుకున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ తరఫున శ్రేయస్ అయ్యర్ పరుగులు సాధిస్తున్నప్పటికీ, అతను చాలా కాలంగా భారత టీ20 జట్టుకు దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా 2023, డిసెంబర్ లో భారత్ తరఫున టీ20 మ్యాచ్ ఆడాడు. ఇంత సుదీర్ఘ విరామం తర్వాత నేరుగా జట్టులోకి వచ్చి కెప్టెన్ అవ్వడం కష్టమనే వాదనలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలకు సెలక్షన్ కమిటీ సూర్యకుమార్‌కే మరో అవకాశం ఇచ్చే సూచనలున్నాయి. కానీ, ఈ సిరీస్‌లో కూడా విఫలమైతే మాత్రం కెప్టెన్సీ మార్పు ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తమిళనాడు ఎమ్మెల్యేలెవరూ రిసార్ట్‌లో లేరు.. డీకే శివకుమార్




బెంగళూరు: తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. టీవీకేకు మద్దతు ప్రకటించిన ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బెంగళూరులోని రిసార్ట్‌కు తరలించారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని చెప్పారు. 'తమిళనాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెంగళూరు వచ్చారనే వార్తల్లో నిజం లేదు. పార్టీ ఆదేశాలను పాటించడమే నాపని. తమిళనాడు అంశం గురించి నాకు తెలియదు' అని మీడియాకు శివకుమార్ తెలిపారు. ప్రైవేటు రిసార్ట్‌కు ఎమ్మెల్యేలు వచ్చారా అని అడిగినప్పుడు ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా రిసార్ట్‌కు రాలేదని అన్నారు. అలాంటి సమాచారం ఏదీ తనవద్ద లేదని, ఉంటే తప్పనిసరిగా చెబుతానని చెప్పారు. రినొవేషన్ పనులు జరుగుతున్నందున రిసార్ట్‌ను మూసివేసినట్టు తెలిపారు. తమిళనాడు ఎమ్మెల్యేలు హైదరాబాద్ వెళ్లినట్టు కొందరు, బెంగళూరు వచ్చినట్టు కొందరు చెబుతున్నారని, ఈ వార్తలు తాను కూడా పేపరులోనే చూశానని చెప్పారు. పార్టీ అధిష్టానం ఏదైనా అదేశాలు ఇస్తే వాటిని తాను పాటిస్తానని తెలిపారు. అయితే ఇంతవరకూ హైకమాండ్ తనను సంప్రదించలేదని వివరించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో, ప్రచారం కోసం మాత్రమే పార్టీ ఆదేశాలతో తాను తమిళనాడు వెళ్లానని, ఆ తర్వాత నుంచి తనకు ఎలాంటి సమాచారం లేదని డీకే తెలిపారు. తమిళనాడులో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల గురించి తనకు తెలియదని చెప్పారు. పుదుచ్చేరి వెళ్లడంపై అడిగినప్పుడు, చాలాకాలంగా అక్కడి శనీశ్వర ఆలయానికి తాను వెళ్లలేదని, దాంతో ఆ ఆలయాన్ని దర్శించానని చెప్పారు. కేరళం ముఖ్యమంత్రి ఎంపిక అంశంపై అడిగినప్పుడు, నాయకులతో సంప్రదింపులు సాగుతున్నాయని, ఆ తర్వాతే పార్టీ అధిష్టానం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## 'జెయింట్ కిల్లర్'కు సీఎం కుర్చీ.. సువేందు అధికారిని బీజేపీ ఎందుకు ఎంచుకుందంటే?

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక కొత్త శకం మొదలైంది. దశాబ్దాలుగా వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న రాష్ట్రాన్ని కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ, తన ముఖ్యమంత్రి అభ్యర్థిగా 'జెయింట్ కిల్లర్' సువేందు అధికారిని ఎంచుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 207 సీట్ల భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన బీజేపీ, మే 8న ఈ కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం ముఖ్యమంత్రి మమతా బెనర్జీని భవానీపూర్‌లో ఓడించినందుకు దక్కిన బహుమతిగా కాకుండా, బెంగాల్ సంక్లిష్ట రాజకీయ, సామాజిక, సంస్థాగత సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ వ్యూహాత్మక అడుగు వేసింది.

'భద్రలోక్' రాజకీయాలకు చెక్.. మహిశ్య వర్గానికి పెద్దపీట

దశాబ్దాలుగా బెంగాల్ రాజకీయాలను 'భద్రలోక్'గా పిలిచే అగ్రవర్ణాలే (బ్రాహ్మణులు, కాయస్థులు) శాసించాయి. అయితే, 2026 ఎన్నికల ఫలితాలు ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. ఓబీసీ, వ్యవసాయ ఆధారిత వర్గాల మద్దతు లేకుండా అధికారంలోకి రావడం అసాధ్యమని నిరూపించాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్ర జనాభాలో దాదాపు 10 శాతం ఉన్న శక్తిమంతమైన మహిశ్య ఓబీసీ వర్గానికి చెందిన సువేందు అధికారిని సీఎంగా ఎంపిక చేయడం ద్వారా బీజేపీ ఒకే దెబ్బకు పలు లక్ష్యాలను ఛేదించింది. వ్యవసాయ ఆధారితమైన ఈ వర్గం, తృణమూల్ కాంగ్రెస్ మైనారిటీ ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల తాము పక్కకు నెట్టబడ్డామనే భావనలో ఉంది. అధికారికి పట్టం కట్టడం ద్వారా, గ్రామీణ, బడుగు వర్గాల ఆకాంక్షలను అర్థం చేసుకునే నాయకత్వానికే తమ ప్రాధాన్యత అని బీజేపీ స్పష్టమైన సంకేతాలిచ్చింది. ఈ నిర్ణయం ఉత్తర బెంగాల్‌లోని నమశూద్ర (మతువ), రాజ్‌బంశీ వర్గాలకు కూడా భరోసా కల్పించింది.

దూకుడైన హిందూత్వానికి చిరునామా



గతంలో ఇతర రాష్ట్రాల నుంచి నాయకులను తీసుకురావడం లేదా విద్యావంతులైన ముఖాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి ప్రయోగాలకు భిన్నంగా, ఈసారి బీజేపీ 'మట్టి మనిషి' ఇమేజ్ ఉన్న సువేందు దూకుడైన హిందూత్వ విధానాన్ని నమ్ముకుంది. ఎన్నికల ప్రచారంలో "జై శ్రీరామ్" నినాదాన్ని ఉత్తరాది నినాదంగా కాకుండా, బెంగాలీ హిందువుల ఆత్మగౌరవ నినాదంగా, మైనారిటీల బుజ్జగింపు రాజకీయాలకు వ్యతిరేక నిరసనగా మార్చడంలో ఆయన సఫలమయ్యారు. మాల్డా, ముర్షిదాబాద్ వంటి మైనారిటీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లోనూ బీజేపీ తన స్థానాలను రెట్టింపు చేసుకోవడం ఈ హిందూ ఓట్ల ఏకీకరణకు నిదర్శనం. ఆరెస్సెస్ భాషను మాట్లాడుతూనే, ప్రజా నాయకుడిగా తన గుర్తింపును కాపాడుకోగలగడం సువేందుకే సాధ్యమైంది.

సంస్థాగత బలం.. 'జెయింట్ కిల్లర్' ఇమేజ్

టీఎంసీ కండబలంతో కూడిన బూత్-స్థాయి నెట్‌వర్క్‌ను ఎదుర్కోవడానికి బీజేపీ వద్ద క్షేత్రస్థాయిలో సరైన యంత్రాంగం లేదనేది చారిత్రక వాస్తవం. సువేందు తనతో పాటు 'దాదా-గిరి'గా పిలిచే ఒక పటిష్ఠమైన సంస్థాగత నిర్మాణాన్ని బీజేపీలోకి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా తూర్పు మేదినీపూర్‌లో ఆయన కుటుంబం ఈ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంది. దిలీప్ ఘోష్ వంటి నేతలు సంస్థాగత అధిపతులుగా ఉంటే, సువేందు ఒక 'యుద్ధ క్షేత్ర కమాండర్'గా నిలిచారు. టీఎంసీ వ్యూహకర్త స్థాయి నుంచి బీజేపీ ముఖచిత్రంగా మారిన ఆయన, టీఎంసీ స్థానిక నాయకుల బలాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన పోరాట పటిమను పార్టీకి అందించారు. అన్నింటికంటే ముఖ్యంగా నందిగ్రామ్ (2021), భవానీపూర్ (2026)లలో రెండుసార్లు సిట్టింగ్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఓడించి, సువేందు అధికారి తిరుగులేని రాజకీయ ఇమేజ్ ను సంపాదించారు. టీఎంసీ అజేయమనేది ఒక అపోహ మాత్రమేనని నిరూపించిన యోధుడిగా ఢిల్లీలోని కేంద్ర నాయకత్వం ఆయనను చూస్తోంది. అందుకే, సువేందు ఎంపిక కేవలం ఒక విజేతకు దక్కిన గౌరవం కాదు, బెంగాల్‌లో దీర్ఘకాలం పాటు పాగా వేయడానికి బీజేపీ పన్నిన ఒక పక్కా వ్యూహం.

## "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా
# తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పెరుగుతున్న నగరీకరణ వల్ల సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి గారు చెబుతూ, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. "హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. కీలకమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఉపరితల రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్‌ల వంటి మూడు విధానాల్లో ట్రాఫిక్‌కు సులభతరమైన రవాణా మార్గాలను కల్పించే విధానాన్ని ఎంచుకున్నాం. ట్రాఫిక్ నియంత్రణ కోసం కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే చేపడితే సరిపోదు. బహుళ విధానాల్లో రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం" అని వివరించారు. "తెలంగాణ రాష్ట్రాన్ని CURE, PURE, RARE విభాగాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాం. ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు లోపలి కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా గుర్తించాం. ఓఆర్ఆర్ బయట నుంచి రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న పెరి అర్బన్ రీజియన్ ఎకానమి ప్రాంతాన్ని ప్రధానంగా మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించాం. ఆ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ గా వ్యవసాయం, దానిక అనుబంధ రంగాలను అభివృద్ధి చేయాలని




ప్రణాళికలను సిద్ధం చేశాం" అని చెప్పారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ రైజింగ్ 2047 మాస్టర్ ప్లాన్‌ను ఇప్పటికే ఆవిష్కరించుకున్నాం. లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. కాలుష్య కోరల నుంచి హైదరాబాద్‌ను కాపాడటానికి మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు నగర సంస్కృతికి అనుసంధానించబోతున్నాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నాం. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు చెప్పారు. హైదరాబాద్ నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రణాళికలను సమావేశంలో ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్టాండింగ్ కమిటీకి వివరించారు. నగర అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం సహకరించేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వం స్టాండింగ్ కమిటీకి విజ్ఞప్తి చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయమని స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్‌తో పాటు ఇతర సభ్యులు అభివర్ణించారు. హైదరాబాద్ నగర జీవన స్థితిగతులను మెరుగుపరిచే మూసీ పునరుజ్జీవ తరహా ప్రాజెక్టు దేశంలోనే మొదటిదని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఈ సందర్భంగా కమిటీ ముఖ్యమంత్రి గారిని అభినందించింది. దీంతో పాటు రాష్ట్రంలో మహిళాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిటీ ప్రశంసించింది. అంతకుముందు సమావేశం ప్రారంభంలో స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులను ముఖ్యమంత్రి గారు సత్కరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి అనుగుణంగా సమగ్ర ప్రణాళికలతో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను స్టాండింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు.

# సువేందు అధికారి అనే నేను..

మొదటి పేజి తరువాయి

సువెందు అధికారి క్యాబినెట్‌లో మంత్రులుగా ఎమ్మెల్యేలు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తానియా, క్షుదీరం తుడు, నిషిత్ ప్రమాణిక్‌లు కూడా ప్రమాణస్వీకారం చేశారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి ముఖ్యమంత్రి సువేందు, ఇతర మంత్రుల చేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అమిత్ షా సమక్షంలో జరిగిన సమావేశంలో సువేందు అధికారి బీజేపీ శాసనసభాపక్ష నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనితో ఆయన బెంగాల్ తొమ్మిదవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతోంది. సువేందు అధికారి ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కోల్‌కతా చేరుకున్న ప్రధాని స్థానిక బీజేపీ సీనియర్ కార్యకర్తలలో ఒకరైన మఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. 1952లో కశ్మీర్‌లో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్యమంలో శ్యామా ప్రసాద్ ముఖర్జీతో కలిసి వెళుతున్న సందర్భంలో మఖన్ లాల్ సర్కార్ అరెస్టయ్యారు. ప్రమాణ స్వీకార మహోత్సవం సందర్భంగా కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ వద్ద మిఠాయిలు, కుంకుమ రంగు 'రసగుల్లాలు' విక్రయానికి అందుబాటులో ఉంచారు. దీనికి ముందు ప్రధాని మోదీ,సువేందు అధికారి తదితరులు రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళులర్పించారు.



ప్రమాణ స్వీకార మహోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు సీనియర్ ఎన్‌డీఏ నేతలు హాజరయ్యారు. కాగా పశ్చిమ బెంగాల్‌కు చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ప్రధాని అక్కడికి చేరుకోగానే 'మోదీ, మోదీ' అనే నినాదాలు ఆ ప్రాంగణమంతటా మార్మోగిపోయాయి. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. ఎన్నికల సంగ్రామంలో సంచలన విజయంతో రాష్ట్రంలో కమలం వికసించింది. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై భవానీపూర్‌లో అద్భుత విజయం సాధించిన బీజేపీ నేత సువేందు అధికారి, ఈరోజు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉత్కంఠభరితమైన రాజకీయ పరిణామాల మధ్య జరుగుతున్న ఈ ఘట్టాన్ని యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు ఎన్‌డీఏ అగ్రనేతలు హాజరయ్యారు.

క్యాబినెట్ రేసులో సీనియర్లు

సువేందు అధికారి నేతృత్వంలో కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వంలో కీలక మంత్రి పదవుల కోసం బీజేపీలోని పలువురు ప్రముఖ నేతలు బలమైన పోటీదారులుగా ఉన్నారు. వారిలో మాజీ కేంద్ర మంత్రి నిశిత్ ప్రమాణిక్, బారక్‌పూర్ ఎమ్మెల్యే అర్జున్ సింగ్, ముర్షిదాబాద్ నుంచి రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే గౌరీ శంకర్ ఘోష్ వంటి కీలక నేతల పేర్లు మంత్రివర్గ కూర్పులో ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

మంత్రివర్గంలో ఆశావహుల జాబితా

వీరితో పాటు మంత్రివర్గంలో స్థానం ఆశిస్తున్న వారిలో మరికొన్ని ప్రముఖ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. పశ్చిమ బెంగాల్ వీహెచ్‌పీ మాజీ అధ్యక్షుడు శృతి శేఖర్ గోస్వామి, మాజీ ఎంపీ రూపా గంగూలీ, న్యాయవాది కౌస్తవ్ బాగ్చీతో పాటు దీపక్ బర్మన్, సజల్ ఘోష్, ఇంద్రనీల్ ఖాన్, జాయెల్ ముర్ము లాంటి నాయకులు కొత్త ప్రభుత్వంలో క్యాబినెట్ బెర్తుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ప్రాపర్టీ టాక్స్ విషయంలో
## పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం: మంత్రి నారాయణ




విశాఖపట్నం,: వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవ సారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. 'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల
## పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం



హైదరాబాద్: తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

## వ్యవసాయ పరికరాలకు రాయితీ దరఖాస్తులు ఆహ్వానం

**మే 19లోపు నమోదు చేసుకోవాలి - మండల వ్యవసాయ అధికారిణి లీలా కుమారి**



పులిచెర్ల, మే 9,(నేటి శుభోదయ) : రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎంఏవై పథకం కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేయనున్నట్లు పులిచర్ల మండల వ్యవసాయ అధికారి డి. లీలాకుమారి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న మరియు సన్నకారు రైతులు, మహిళా రైతులకు యంత్రాల యూనిట్ ధరపై 50 శాతం వరకు సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం రాయితీ అందించనున్నట్లు వెల్లడించారు.రైతులు ఈ నెల 19వ తేదీలోపు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహాయంతో దరఖాస్తులు సమర్పించుకోవచ్చన్నారు. అందిన దరఖాస్తులను ఈ నెల 23 నుంచి 25 వరకు జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన రైతులు ప్రభుత్వ రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. లీలాకుమారి శనివారం ఒక ప్రకటనలో కోరారు.

## రమణీయంగా వైశాఖమాసం శ్రావణా నక్షత్ర శ్రీగిరి గిరిప్రదక్షిణ

**- శ్రీ లక్ష్మీ పద్మావతి సమేతంగా భక్తులను అనుగ్రహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి**

**- పల్లకిలో పరంధాముడు**



ఒంగోలు, నేటి శుభోదయ ::: శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రమును పురస్కరించుకొని వైశాఖమాసం బహుళ సప్తమి, శనివారం ఉదయం శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం ఒంగోలు నగరంలో అత్యంత శోభాయమానంగా భక్తియుతంగా జరిగింది. ఇరుదేవేరులతో కూడి శ్రీ వేంకటేశ్వర స్వామివారు అడుగడుగునా భక్తుల నిరాజనాలందుకున్నారు.శ్రీగిరి పాద పీఠం వద్దగల బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా తులసి, పుష్పమాలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ట చేసి భక్తులు తమ భుజస్కందాలపై మోస్తూ గోవిందనామావళి పలుకుతూ చక్రతాళ్వార్ సెంగోల్, గరుడ, హనుమాన్, శంకు చక్ర త్రిపుండ్రాలను చేపట్టి జిల్లా కోర్టు, గ్రంథాలయం, కేశవ స్వామిపేట, భగీరథ మందిరం, వేప అంకమ్మతల్లి మందిరం, సీతారామపురం, గద్దలగుంట, రాజాపనగల్ రోడ్డు మీదుగా శ్రీగిరి చేరి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహ కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, దోగిపర్తి మల్లికార్జున, దేసు కృష్ణ, సెనెగేపల్లి నాగాంజనేయులు, మద్దాలి సురేష్, కె.వి.ఎస్ (పెద్దిశెట్టి )సుబ్రమణ్యం, బొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, వారణాశి రవిచంద్ర, గ్రంధి సుధీర్, తాతా రామకృష్ణ, తెనాలి రాఘవ, అమర్నాథ్, కటకం అనంతనారాయణ గుప్త, విశ్వనాధుల వెంకట సుబ్బారావు, వెంకటరమణ మెడికల్, తూము బాలకృష్ణ, సెనెగేపల్లీ మోహనరావు, బృందాదేవి, కొనిజేటి కృష్ణ కిషోర్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## లూపస్‌పై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

**- వైద్యులు అభిచంద్ర మద్దినేని , బాల భాస్కర్ రెడ్డి**

**- నేడు ప్రపంచ లూపస్ దినోత్సవం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజల్లో లూపస్ వ్యాధిపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ రుమటాలజిస్టు డాక్టర్ అభిచంద్ర మద్దినేని, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బాల భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ లూపస్ దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మంలోని నెహ్రూ నగర్ లో గల శ్రీ చక్ర హాస్పిటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లూపస్ లక్షణాలు, జాగ్రత్తలు, చికిత్స వివరాలను వివరించారు.లూపస్ అనేది శరీర రక్షణ వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) పొరపాటున శరీరంలోని ఆరోగ్యకర కణాలపైనే దాడి చేసే ఆటో ఇమ్యూన్ వ్యాధి అని పేర్కొన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు, చర్మం, కీళ్లు వంటి అవయవాలపై ప్రభావం చూపే అవకాశముందని వివరించారు.ముఖ్య లక్షణాలుగా తీవ్రమైన అలసట, జ్వరం, కీళ్ల నొప్పులు, జుట్టు రాలడం, ముఖంపై సీతాకోకచిలుక ఆకారంలో ఎర్రటి మచ్చలు, నోటిలో పుండ్లు, చర్మ సున్నితత్వం వంటి సమస్యలు కనిపిస్తాయని చెప్పారు. గర్భిణీలలో కూడా లూపస్ ప్రభావం ఉండే అవకాశ ముండడంతో వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు.లూపస్ పూర్తిగా నయం కాకపోయినా సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే సాధారణ జీవితం గడపవచ్చని డాక్టర్ అభి చంద్ర మద్దినేని తెలిపారు.




సూర్యకాంతి నుండి రక్షణ, వైద్యుల సూచించిన మందుల వాడకం, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమపానం మానేయడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అవగాహనతో జీవితం మారుతుందని, లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన కోరారు.


## కమలపాడులో ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం




యాడికి మే 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక మండల కేంద్రంలోని కమలపాడు గ్రామంలో శనివారం క్షయ వ్యాధి శిబిరాన్ని ప్రారంభించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా శనివారం కమలపాడు గ్రామంలో డాక్టర్ పరమేశ్వర్ మరియు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత ఎక్స్-రే శిబిరాన్ని నిర్వహించారు.గ్రామంలో క్షయ వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలోనే గుర్తించడంతో పాటు, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించేందుకు పద్నాలుగు ఏళ్లు పైబడిన ప్రజలందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం మే తొమ్మిదవ తేదీన కూడా కొనసాగుతుందని, కావున గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని, మధ్యలో చికిత్స ఆపకూడదని హెచ్చరించారు. వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు రుమాలు అడ్డు పెట్టుకోవాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ పర్యవేక్షకులు రామ్ ప్రసాద్ గౌడ్, సునీల్, నాగరాజు, జీనత్, భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ టీబీ రహిత సమాజం కోసం సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు...




## నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



ఏలూరు, నేటి శుభోదయ ::: పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం, భోగాపురం గ్రామానికి చెందిన సాయిబాబు (లేటు), విజయలక్ష్మి దంపతుల కుమారుడు శేషుబాబు వివాహము కృష్ణ జిల్లా, బీల్లనపల్లి గ్రామ వాస్తవ్యులు గవిరినేని సతీష్, అనిత దంపతుల కుమార్తె తేజశ్రీ తో గురువారం జరుగగా, ఈ వివాహ రిసెప్షన్ శనివారం ఉదయం భోగాపురంలోని వరుని స్వగృహమునందు వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ వేడుకకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఆయన కార్యాలయ ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, "మహేష్ అన్న పెళ్లికానుక" బహుమతులను అందజేశారు.

## భోజనం గ్రామ శ్రీ ముక్తేశ్వరస్వామి ప్రతిష్టకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం



నంద్యాల, నేటి శుభోదయ ::: శ్రీశైల నియోజకవర్గం, బండి ఆత్మకూరు మండలం భోజనం గ్రామంలో ఈ నెల 11 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ ముక్తేశ్వర స్వామి వారి ధ్వజ, పరివార సమేత శ్రీ లక్ష్మి, గణపతి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆహ్వానం అందించి, ప్రచార కరపత్రం ఆవిష్కరణ చేశారు. శనివారం నంద్యాల పట్టణంలో భోజనం గ్రామ పెద్దలు ఎం. మనోహర్ రెడ్డి, సి. వెంకటేశ్వర్లు, నందకుమార్ యాదవ్, వడ్డె సురేంద్ర, వడ్డె కేదారనాథ్, బి. నాగేశ్వరావు, కిట్టు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసి భోజనం గ్రామంలో జరిగే విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆహ్వానించారు.

## తెలుగుదేశం పాలనలోనే దళిత, క్రైస్థవులకు రక్షణ, న్యాయం

**- సీఎం చంద్రబాబు దృష్టికి దళిత, క్రైస్థవుల న్యాయమైన డిమాండ్ తీసుకెళ్లుతా**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: దళితుల భవిష్యత్ కోసం ఆనాడే డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్, బాబు జాగ్జీవన్ రామ్ లు పనిచేసి రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కులు, రక్షణ కల్పించారని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంతరానితన నిర్మూలనకు, దళితులకు పక్కాగృహాలు, సాగు భూమి అందించారని, దళితుల రక్షణకు ఎస్. సి. కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల ఎస్ పి జి మైధానంలోని రైడర్ మెమోరియల్ హాల్ లో దళిత, క్రైస్థవుల రాష్ట్ర గర్జన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దళిత, క్రైస్తవులకు స్వతంత్ర్య భారత దేశంలో తెలుగుదేశం పాలన దివంగత ఎన్ టీ ఆర్, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో న్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు దళిత, క్రైస్థవుల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తున్నారని, ఎస్. సి కార్పొరేషన్ ఏర్పాటు చేసి సాగుభూమి అందించారని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దళిత బిడ్డల ఉన్నత చదువులకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సాహిస్తున్నారన్నారు. మీ న్యాయమైన డిమాండ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల పార్లమెంట్ ఎన్నికల్లో దళిత, క్రైస్థవులు తన విజయానికి పూర్తి సహకారం అందించారని, మీ మేలు మరువలేనిది అన్నారు. పార్లమెంట్ దృష్టికి మీ సమస్య తీసుకొని వెళతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. పార్లమెంట్ పరిధిలో మీకు ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించండని కోరారు. దళిత కుటుంబాలు అంటే బైరెడ్డి కుటుంబంకు ఎంతో గౌరవం అని, టీడీపీ ఎమ్మెల్యే గా ఉన్న మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి మా గ్రామ సమీపంలో ఉన్న సంకిరేణిపల్లె గ్రామ సభ వద్ద దీనంగా ఏడుస్తున్నా రెండేళ్ల బాలికను చూసి ఎవరి బిడ్డ అని మా నాన్న గ్రామస్థులను ఆరా తీయగా మా గ్రామ దళిత కాలనీ బిడ్డ ఇటీవల వారి అమ్మా, నాన్న చనిపోయారు అనగానే గ్రామస్థుల అనుమతితో ఆ ఆడపిల్లను మా ఇంటికి తీసుకొచ్చి, మాతో సమానంగా ఉన్నత చదువు అందించి, బెంగళూరులో ప్రముఖ ఐ టీ కంపెనీలో జాబ్ చేస్తూ, ఇటీవల ఘనంగా పెళ్లి చేశారని, సమానత్వంకు మా బైరెడ్డి కుటుంబం ఇస్తున్న గౌరవం ఇదే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత, క్రైస్థవుల రక్షణకు, వారి భవిష్యత్ కు కట్టుబడి పనిచేస్తున్నారని, సీఎం చంద్రబాబు ద్వారా మీకు న్యాయం జరుగుతుందని, టీడీపీ మీకు అండగా ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ దళిత, క్రైస్థవులకు టీడీపీ తోనే మేలు జరుగుతుందని, మీకు టీడీపీ అండగా, రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఎనుముల రాజకుమార్, వేల్పుల. విజయ్ కుమార్, కేడెం విశ్వనాథం తో పాటు రాష్ట్రంలోని ప్రముఖ దళిత, క్రైస్థవ సంఘాల ప్రతినిధులు, ఫాస్టర్లుపాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు ప్రభుత్వం

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, నేటి శుభోదయ ::: గ్రామాల్లో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించి, మూర్వకొండ శ్రీ అభయాంజనేయ స్వామి, నెహ్రూ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల ధ్వజ స్థంబాలు, విగ్రహాలు ప్రతిష్ట మహోత్సవాలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సమయంలో మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి గ్రామాల్లో చేపట్టిన సిమెంట్ రోడ్లు, చెక్ డ్యామ్ లు, నీటి కుంటలు నేటికీ ప్రజలకు ఉపయోగపడడం సంతోషంగా ఉందని, సీఎం చంద్రబాబు ద్వారానే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ రూ.25 లక్షలే కాదు గ్రామానికి మరికొంత నిధులు మంజూరు చేసి నెహ్రూ నగర్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అన్నారు. ఒకే సారి రెండు నూతన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొనడం నా అదృష్టమని ఎంపీ డాకర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కట్టుబడి శ్రీనివాస నాయుడు, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, రఘురామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, జయరామిరెడ్డి, మురళి, ధర్మ క్షేత్ర, పి ఆర్ డి ఈ, ఏ ఈ, తహసీల్దార్, గ్రామ టీడీపీ నాయకులు, ఆలయాల కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## మద్దరేవుల ఈడిగపల్లి లో మోటర్ చెడిపోయి త్రాగునీటికి కటకటలి

**వారం రోజులైనా పట్టించుకొని స్పెషల్ ఆఫీసార్ ,పంచాయతీ అధికారీలి**

**పాతమాదిగపల్లి, ఈడిగపల్లి, మాలపల్లె లకు సరఫరా కాని త్రాగునీరులి**



లక్కిరెడ్డిపల్లి నేటి శుభోదయ దినపత్రిక మే ,9:మండలం లోని మద్దిరేవుల గ్రామ సచివాలయం పరిధిలోని ఈడిగపల్లి లో త్రాగునీరు మోటర్ చెడిపోయి వారం రోజులు అయినది. దీంతో త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. జీవాలు, ప్రజలు ఇబ్బందులను పట్టించుకొనే నాధుడే కరువయ్యారు. గ్రామ సెక్రటరీ నీ అడుగుదామని ఆయన దృష్టికి తీసుకెళు దామంటే సచివాలయానికి రాకుండా లక్కిరెడ్డిపల్లి లోని అన్ని గ్రామ పంచాయతీల సేవలు చేయడానికి అంకితం అయ్యాడని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామ ములో త్రాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న అధికార పార్టీ గ్రామ నాయకులకు చెపుదామన్న ఫోన్ తీయకుండా కాలం గడుపుతున్న వైనం. త్రాగునీటి కష్టాల ఎవరికి చెప్పుకోవాలి అని మహిళలు అంటున్నారు.ఉన్న మోటర్ చెడిపోయింది మరొక మోటర్ ఉన్న అందులోని త్రాగునీరు సరిపోవటలేదని గంటల తరబడి మండుటెండలో ఉన్నా నీరు రావడం లేదని గ్రామస్థులు అంటున్నారు. బోరులో నీరు సరిపడా ఉన్నప్పటికీ మోటర్ తయారు చేయించే వారు లేరని గతంలో ఎప్పుడూ ఇలాంటి త్రాగునీరు వెతలు చూడలేదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జి ఎం ఆర్ కాలనీ లో కూడా మోటర్ చెడిపోయి త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్థులు చెబుతున్నారు. మాజీ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ దృష్టికి విషయం తెలుపగా గతంలో నెహ్రూ నగర్, ఈడిగపల్లిలో కొత్తగా మోటర్లు బిగించి త్రాగునీరు సరఫరా చేసినా మిగతా



గ్రామాలలో కూడా మోటర్లు తయారు చేయించి త్రాగునీరు వెతలు తీర్చిన పంచాయతీ అధికారులు ఇప్పటికీ త్రాగునీటి బిల్లులు చెల్లించలేదని జిల్లా అధికారులు, అధికారపార్టీ నాయకులు బిల్లులు నిలుపుదల చేయనున్నారని మండల అధికారిని, గ్రామ సెక్రెటరీ వారిపై సాకులు చెబుతున్నారని ఆవేదన ఆమె వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలలో త్రాగునీటి ఇబ్బందులు ఎప్పుడూ ప్రజలు ఎదుర్కోలేదని అన్నారు. కరోనా సమయంలోనూ ప్రజల ఇబ్బందులు తీర్చామని, త్రాగునీటి కష్టాల బారినా పడకుండా ఆదు కున్నామన్నారు.పంచాయతీ అధికారులు చొరవ చూపి త్రాగునీటి మోటర్ రిపేర్లు చేయాలని ఆదేశిస్తే ఇప్పటికైనా నా వంతుగా త్రాగునీటి సరఫరా ప్రజలకు అందించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ లో నిధులు ఉన్నా పాత బిల్లులు చెల్లించకుండా అధికారులు జాప్యం చేయడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. ఇంత జరుగుతున్న గ్రామ అధికారులు గ్రామ సచివాలయానికి రాకుంటే నేను ఎవరిని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## నేరాల నియంత్రణకు పోలీసుల ప్రత్యేక తనిఖీలు



పులిచెర్ల, మే 9,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్లూరు ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి శనివారం జ్యోతి నగర్ కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, మహిళలపై నేరాలు, రోడ్డు భద్రత, ధైర్య స్పర్శ, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు సూచించారు.

## వైభవంగా నూతన గృహప్రవేశ మహోత్సవం

**హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు**



యాడికి మే 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో శనివారం నిర్వహించిన వంకం నాగరాజు నూతన గృహప్రవేశ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. తెలుగుదేశం కార్యకర్త వంకం నాగరాజు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మండల పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన వంకం నాగరాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి నిర్మించుకున్న నూతన గృహం ఆ కుటుంబానికి సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలో పార్టీ నాయకులు విశ్వనాథ్, కూన వెంకటస్వామి, వీరేష్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు. నూతన గృహ యజమాని వంకం నాగరాజు అతిథులందరినీ సాదరంగా ఆహ్వానించి, వారికి మర్యాదలు గావించారు. రాజకీయాలకు అతీతంగా పలువురు స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు....

## వైసీపీ నేత చొప్పా వెంకటరెడ్డి బీజేపీలో చేరిక




రాజంపేట నేటి శుభోదయ దినపత్రిక మే,9:రాజంపేట మండలం హెచ్. కొత్తపల్లి గ్రామానికి చెందిన మన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు, క్రషర్ యజమాని చొప్పా వెంకటరెడ్డి వైసీపీని వీడి బీజేపీలో చేరారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు లక్ష్మీకర్ రెడ్డి, అనుచరులు కూడా బీజేపీలో చేరారు. శుక్రవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. వెంకటరెడ్డి చేరికతో రాజంపేట ప్రాంతంలో బీజేపీ బలం పెరుగుతుందని నేతలు పేర్కొన్నారు.

# పోషణ అభియాన్ ఉద్యోగుల మనుగడ ప్రశ్నార్థకమేనా

హైదరాబాద్, నేటి శుభోదయ ::: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ పథకం తెలంగాణలో ఎందుకు నిర్వీర్యం అవుతుందో, ఆ పథకం కింద పని చేస్తున్న ఉద్యోగుల మనుగడ ఎందుకు ప్రశ్నార్థకంగా మారిందో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల పనితీరు తేట తెల్లం చేస్తుంది. అసలు ఈ పథకం క్రింద లబ్ధి పొందడానికి అర్హులు ఎవరు అంటే గర్భిణీలు , గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం వరకు,? బాలింతలు శిశువు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు (తల్లికి), 2 సంవత్సరాల వరకు (బిడ్డకు పరోక్షంగా). చిన్నారులు 6 నెలల నుండి 6 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు. కిశోర బాలికలు, ముఖ్యంగా 14 నుండి 18 ఏళ్ల మధ్య ఉండి, రక్తహీనత లేదా పోషకాహార లోపం ఉన్నవారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల నుండి 40 లక్షల వరకు పైన పేర్కొన్న విధంగా గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు, కిశోర్ బాలికలు సేవల పొందుతున్నారు.పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో పోషణ అభియాన్ పథకం అద్భుతంగా అమలవుతూ, అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు సేవలు అందించడంలో పారదర్శకత వహిస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది, కానీ తెలంగాణ రాష్ట్రంలో పథకం అమలులో దేశంలోనే చివరి స్థానంలో ఎందుకు ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అంగనవాడి కేంద్రాలలో అందిస్తున్న సేవలు పారదర్శకతతో ఉండాలని పోషణ ట్రాకర్ అనే అప్లికేషన్ నీ ప్రవేశపెట్టి లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తూ, నమోదైన లబ్ధిదారుల పౌష్టిక విలువలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ దానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుంది. ఇటీవల కాలంలో పోషణ అభియాన్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి అంగనవాడి టీచర్లకు, సూపర్వైజర్లకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు అందజేసి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ అప్లికేషన్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ సమయంలో ప్రస్తుత ప్రభుత్వము మొబైల్ ఫోన్ల కొనుగోలులో అవకతవకలకు పాల్పడిందంటూ ప్రతిపక్ష పార్టీలు ఆధారాలతో సహా నిరూపిస్తూ కేంద్ర మంత్రులకు లేఖలు రాయడం, సిబిసిఐడి విచారణకు ఆదేశించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. 30 కోట్ల కుంభకోణం జరిగినట్లు కళ్ళకు అద్దినట్లు చూపించిన ఘటనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. తెలంగాణలో పోషణ అభియాన్ పథకం ఎందుకు ప్రక్కదోవ పడుతుందంటే..?? కేంద్ర ప్రభుత్వం యూనిసెఫ్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ స్టాండర్డ్స్ తో వారు సూచించిన పౌష్టిక ఆహారం మాత్రమే అందజేయాలి, కానీ తెలంగాణ ప్రభుత్వం వారి రాజకీయలబ్ధి, ఆర్థిక ప్రయోజనాల కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా కిశోర బాలికలకు చిక్కి ప్రోగ్రాం, అంగనవాడి కేంద్రాలలో తొలిముద్ద అనే బ్రేక్ఫాస్ట్ పథకం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకం క్రింద మంజూరు చేస్తున్న నిధులను వీటికి వినియోగించడం ఒక ప్రధాన కారణం. వీరి ఆర్థిక రాజకీయ ప్రయోజనాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పోషణ అభియాన్ పథకం అమలుపరచడంలో కేంద్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది, తద్వారా 35 లక్షల నుండి 40 లక్షల మంది లబ్ధిదారులకు అన్యాయం జరిగే పరిస్థితి దాపురిస్తుంది ఇందులో ప్రధానమైన అంశం

**- "పోషణ అభియాన్ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి గోసలు"**

జనవరి 1, 2018 లో అధికారికంగా కేంద్రంలో పోషణ అభియాన్ పథకం లాంఛనంగా ప్రారంభించినప్పటికీ రాష్ట్రంలో మాత్రం 2019 నుండి అమలు చేయడం జరిగింది.

ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచడానికి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడిన గ్లోబల్ ఆర్గనైజేషన్ అయినటువంటి ఎన్జీవో తోటి కుదుర్చుకొని 2026 మార్చి వరకు అంత పెద్ద ఎన్జీవో ఎటువంటి చార్జెస్ చేయకుండా ఉచితంగా సేవలందిస్తూ, వారి సంస్థ ద్వారా రాష్ట్రంలో ఒక ఇద్దరు వారి ప్రతినిధులకు స్వతహాగా వారు జీతభత్యాలు నెలకు లక్షల్లో చెల్లిస్తూ , రాష్ట్రంలో ఉన్న 149 అంగనవాడి ప్రాజెక్టులలో 149 మంది బ్లాక్ కోఆర్డినేటర్లు, 33 జిల్లాల 33 మంది డిస్టిక్ కోఆర్డినేటర్లు, 33 జిల్లాల డిస్టిక్ ప్రాజెక్టు అసిస్టెంట్లు, రాష్ట్ర స్థాయిలో స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ క్రింద పదిమందినీ వారి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అనుగుణంగా పారదర్శకతతో కూడిన నియామకాలు చేపట్టి, పోషణ అభియాన్ పథకం ముఖ్య లక్ష్య మైనటువంటి పోషణలోప నివారణ ,అతి తీవ్ర పోషణలోప నివారణ, కోసం కృషి చేయడం జరుగుతుంది. సుమారు 25 మంది రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నప్పటికీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోషణ అభియాన్ పథకం నిధులు మొబైల్ కొనుగోలు విషయంలో కుంభకోణంతో పాటు అనేక ఆరోపణలు ఎదుర్కోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పోషణ అభియాన్ పథకానికి రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు విషయంలో సందేహించాల్సిన పరిస్థితి ఏర్పడే విధంగా రాష్ట్ర స్థాయి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించారు. 8 సంవత్సరాల నుండి అరకొర జీతాలతో అనగా ఒక ప్రాజెక్టు బ్లాక్ కోఆర్డినేటర్ అంటే 200 నుండి 250 కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన అప్లికేషన్లు వివరాలు నమోదు చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్ ఎంప్లాయిల విధి నిర్వహణ కూడా వారే చేసే పరిస్థితి అయినా కూడా వారి జీతము 20,000 అయినప్పటికీ 18000 మాత్రమే వారి చేతికందుతుంది, అదేవిధంగా జిల్లా సమన్వయకర్తకు 30 వేల జీతం ఉండగా 28600 మాత్రమే వస్తాయి కానీ జిల్లా స్థాయిలో వేల సంఖ్యలో ఉన్న అంగనవాడి కేంద్రాల నిర్వహణ, పౌష్టికాహార పంపిణీ, ఎప్పటికప్పుడు డేటా ఎనాలసిస్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయాల్సి ఉంటుంది, రాష్ట్రస్థాయిలో ఉన్న డైరెక్టరేట్ కార్యాలయంలో ఉన్న పదిమంది సిబ్బంది జిల్లా స్థాయి, ప్రాజెక్టు స్థాయి కోఆర్డినేటర్లను, సమన్వయ పరుస్తూ పథకం అమలుకు అహర్నిశలు కృషి చేస్తారు, కేంద్ర ప్రభుత్వం నిధులు లేనిదే రాష్ట్ర ప్రభుత్వం నిధులు ద్వారా అంగన్వాడి వ్యవస్థ గాని అంగన్వాడీలు అందిస్తున్న సేవలు గాని నడవలేని పరిస్థితి ఉంది.కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఆధారపడి నడిపిస్తున్న అంగనవాడి కేంద్రాల విషయంలో ప్రభుత్వ ప్రత్యేక దృష్టి పెట్టకపోగా ఉచితంగా సేవలందిస్తున్నటువంటి ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో కూడా గ్లోబల్ ఆర్గనైజేషన్ అయినా ఆగా ఖాన్ ఫౌండేషన్ తో ఎందుకు కొనసాగించలేకపోయింది.రాష్ట్రస్థాయిలో ఉన్న ప్రైవేటు ఏజెన్సీలకు ఇచ్చి పథకం అమలు చేయాలనే కుట్రకు తెర లేపారు. ఒకవేళ ఆగా ఖాన్ ఫౌండేషన్ తో రద్దు చేసుకోవాలని ఉద్దేశం ఉన్నట్లయితే జనవరిలోనే వారికి తెలియజేసి మార్చి 31వ తేదీ తోటి మీతో మాకు సంబంధం లేదని యుటిలైజేషన్ సర్టిఫికెట్ తీసుకొని మరో సమస్త గొప్ప చెప్పాల్సి ఉంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం అటువంటి ప్రక్రియకు పూనుకోకపోగా, ఈ యొక్క పోషణ అభియాన్ ఉద్యోగుల కాంట్రాక్ట్ ఎక్స్టెన్షన్ ఫైల్ ని ప్రక్కన పెట్టి వారు ఏ సంస్థ కింద పని చేస్తున్నారో ఎవరి కోసం పని చేస్తున్నారు తెలియని పరిస్థితిలోకి తీసుకొచ్చారు.అరకొర జీతాలతో చాలీచాలని జీతభత్యాలతో అఘాఖాన్ అనే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ లో పనిచేస్తున్నామని , ఆ యొక్క సమస్య ఎక్స్పీరియన్స్ ద్వారా బయటికి వెళితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులలో అటెండర్ స్థాయి పని నుండి ఆఫీసర్ స్థాయి పని వరకు చేయడం జరిగింది. ఇప్పుడు ప్రైవేటు ఏజెన్సీ లోకి ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం తో మెమరీండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ చేయకపోగా ఏదో ఒక రాష్ట్ర స్థాయిలో ప్రైవేటు ఏజెన్సీ కీ ఒప్పా చెప్పకుండా ప్రాసెస్ అయిన ఫైల్ ని ఎవరు త్రొక్కి పడుతున్నారు ఎందుకు త్రొక్కబడుతున్నారో తెలియాల్సిన అవసరం ఉంది. ఆ సంస్థ తో ఒప్పందం కుదిరితే కేంద్ర ప్రభుత్వ నిధుల్లో కొద్దిగా జాప్యం జరిగినప్పటికీ ఉద్యోగాల జీతాల విషయంలో వారి స్వతహాగా వారి సంస్థ నుండి క్రమం తప్పకుండా అందజేస్తూ పథకం అమలు చేయడానికి కృషి చేసింది. అలాంటి సంస్థకు ఎందుకు ఇవ్వడం లేదు.. ఆ సమస్త అందిస్తున్న ఇస్తున్న సేవలకు ఎటువంటి చార్జ్ చేయకపోను ఎదురుగా వారే లక్షలలో జీతాలు చెల్లిస్తారు రాష్ట్ర కార్యాలయంలో ఉన్న సిబ్బందికి, ఇప్పుడు ప్రైవేట్ ఏజెన్సీకి ఇచ్చే కుట్రలో భాగంగా పోషణ అభియాన్ ఉద్యోగులకు వచ్చే అరకొర జీతాలలో ఏజెన్సీ ఫీజు అని, ఈఎస్ఐ, పిఎఫ్,జిఎస్ టి అని కట్టింగ్లు చేస్తూ ఇప్పుడు అందుతున్న జీతాలలో సగం బాగా మాత్రమే అందుతాయి, ప్రైవేట్ ఏజెన్సీలు ఉద్యోగుల నుండి వసూలు చేసిన ఈఎస్ ఐ, పిఎఫ్ లాంటి సొమ్ము ఎప్పుడూ ప్రభుత్వ ఖాతాలో జమ చేసిన సందర్భాలు లేవు, పారదర్శకతతో కూడిన నియామకాల జరగవు, అంగట్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అంటూ ప్రచారానికి తెర లేపుతారు, గత ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న సిబ్బంది వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడాల్సిందేనా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకొని, ఏదో ఒక సంస్థ ద్వారా ఒప్పందం కుదుర్చుకొని అటు అంగన్వాడి కేంద్రాల్లో నమోదైన లబ్ధిదారులకు పోషణ అభియాన్ పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు మరియు అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులు వాపోతున్నారు. పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇటీవల కాలంలో నేరుగా సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేరుగా భేటీ అయి పలు సమస్యలపై చర్చించారు, ముఖ్యంగా ఉద్యోగుల కాంట్రాక్ట్ క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, హెల్త్ పాలసీ విషయాలు చర్చించి వీటిపై ప్రభుత్వం సానుకూల పద్ధతిలో నిర్ణయం తీసుకునే విధంగా చొరవ చూపాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆందోళనలు, నిరుద్యోగుల ఆందోళనలను, అభ్యర్థుల ఆందోళనలను, నిరుద్యోగ సమస్య పై నోరు విప్పని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలపై నేరుగా సచివాలయం రావడంపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి తో చర్చించడం యొక్క సమస్య తీవ్రతరం గురించి రాష్ట్రవ్యాప్తంగా ఆలోచింపజేసింది.

# బీసీ హాస్టళ్లు భేష్-ఐవీఆర్ఎస్ సర్వేలో టాప్ ప్లేస్

**సంక్షేమ హాస్టళ్లలో 78.20 శాతంతో అగ్ర స్థానంలో బీసీ హాస్టళ్లు.-విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయ సేకరణలో వెల్లడి**

**-కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల చదువుకు ప్రాధాన్యం**

**-అధికారంలోకి రాగానే గత ప్రభుత్వపు రూ.110 కోట్ల డైట్ బకాయిల చెల్లింపు.-ఎఫ్ఆర్ఎస్ తో ఏడాదిలో రూ.6 కోట్ల ఆదా, హెచ్.పి.టి.ఎస్. యాప్ తో నిరంతర పర్యవేక్షణ**

**-ఇటీవల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బీసీ విద్యార్థులు**

అమరావతి, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కూటమి ప్రభుత్వం రాకతో బీసీ బిడ్డల విద్యకు ఆసరాగా నిలిచే హాస్టళ్లు మెరుగైన పనితీరుతో ముందంజలో నిలుస్తున్నాయి. మౌలిక సదుపాయల కల్పన, ఆరోగ్యకరమైన మెనూ, బోధనలతో రాష్ట్ర స్థాయిలో బీసీ హాస్టళ్లు అగ్రగామిగా నిలిచాయి. పరిశుభ్రమైన వాతావరణం, పరిశుద్ధమైన తాగునీటి కల్పన, ఆరోగ్యభద్రతతో కూడిన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల మనస్సును బీసీ హాస్టళ్లు గెలుచుకున్నాయి. హాస్టళ్ల నిర్వహణపై ప్రభుత్వ ఐవీఆర్ సర్వేలో మిగిలిన సంక్షేమ హాస్టళ్లకంటే బీసీ సంక్షేమ హాస్టళ్లు 78.02 శాతం సంతృప్త స్థాయిలతో ప్రథమ స్థానంలో నిలిచి ఔరా అనిపించుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1110 బీసీ బాలురు, బాలికల హాస్టళ్లు ఉన్నాయి. గత ప్రభుత్వంలో బీసీ సంక్షేమ హాస్టళ్లు పూర్తిగా నిరాదరణకు గురయ్యాయి. నిధులు విడుదల చేయకపోవడంతో మరమ్మతులు సైతం నోచుకోలేకపోయాయి. కనీసం డైట్ బిల్లు కూడా చెల్లించకపోవడంతో బీసీ బిడ్డలు అర్థాకలితో నరకం చూశారు. కాస్మోటిక్ ఛార్జీలు సైతం చెల్లించిన పాపానపోలేదు. దినదిన గండంగా ఆ అయిదేళ్లు బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులు కాలం నెట్టుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో ఇతర సంక్షేమ హాస్టళ్లతో పాటు బీసీ సంక్షేమ హాస్టళ్లకు మంచిరోజులు ప్రారంభమయ్యాయి. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు బీసీ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ముందుగా బీసీ బిడ్డల ఆకలి తీర్చేలా రూ.110 కోట్ల మేర డైట్ బకాయిలను చెల్లించారు. నాటి నుంచి ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తూ వస్తున్నారు. కాస్మోటిక్ ఛార్జీలను సైతం విద్యార్థులకు సకాలంలో చెల్లిస్తున్నారు. 23 నెలల కాలంలో బీసీ హాస్టళ్ల మరమ్మతులు, ఇతర నిర్మాణాల కోసం రూ.100 కోట్లు వెచ్చించారు. రూ.2 కోట్లతో 104 హాస్టళ్లలో విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అందజేయడానికి ఎస్.ఆర్. శంకరన్ రిసోర్స్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో బీసీ బిడ్డలు 85.99 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**విద్యార్థుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట**

విద్యతోనే బీసీలను అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధించగలరన్నది సీఎం చంద్రబాబు ఉద్దేశం. అందుకే బీసీ బిడ్డల విద్యకు, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా 971కి పైగా మరుగుదొడ్ల నిర్మాణం విస్తృతంగా చేపట్టారు. ఇప్పటికే కొన్ని హాస్టళ్లలో నిర్మాణాలు పూర్తికాగా, మరికొన్నింటిలో మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయనున్నారు. అన్ని హాస్టళ్లలో పరిశుభ్రమైన తాగునీరు అందించడానికి రూ.21 కోట్లతో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. దోమల నివారణే లక్ష్యంగా రూ.6 కోట్లు వెచ్చించి, అన్ని హాస్టళ్లలోనూ తలుపులకు, కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేశారు. హాస్టళ్లలో నిరంతర విద్యుత్ సరఫరా చేసేలా రూ.20 కోట్లతో ఇన్వర్టర్లను ఏర్పాటు చేసింది. వంట పాత్రలు, ఇతర సామాగ్రి కోసం రూ.18 కోట్లు అందజేసింది. పౌష్టికాహారం అమలులో భాగంగా హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నారు. మెనూ సక్రమంగా అమలు కోసం కుక్ లు, కమాటీలను ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. హాస్టళ్లలో పరిశుభ్రత కోసం 1,291 పారిశుధ్య సిబ్బందిని త్వరలో నియమించడానికి చర్యలు చేపట్టింది. బీసీ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ఆరోగ్య, ఆహార భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం.

**ఎఫ్ఆర్ఎస్ తో రూ.6 కోట్ల ఆదా**

బీసీ హాస్టళ్లలో నిర్వహణలో పారదర్శకతకు పెద్దపీట వేయసాగారు. విద్యార్థుల హాజరులో ఆరోపణలకు తావులేకుండా ముఖ ఆధారిత హాజరు(ఎఫ్ఆర్ఎస్)ను తీసుకొచ్చారు. ఇందులో భాగంగా హాస్టల్ సిబ్బందికి సైతం ఎఫ్ఆర్ఎస్ ను అమలు చేశారు. ఈ వ్యవస్థను అమలు చేయడంతో విద్యార్థుల హాజరు మెరుగవ్వడమే కాకుండా విధి నిర్వహణలో సిబ్బంది సమయపాలన పాటించ సాగారు. అన్నింటికంటే ముఖ్యంగా విద్యార్థుల మెనూకు అవసరమయ్యే నిత్యావసర సరుకుల దుర్వినియోగానికి అడ్డుకట్టపడింది. దీనివల్ల నెలకు రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వరకూ, ఏడాదికి రూ.6 కోట్లకు పైబడి ఆదా అయ్యింది. ఎఫ్ఆర్ఎస్ విధానం మొట్టమొదటిసారిగా బీసీ హాస్టళ్లలో అమలు చేయడం విశేషం. హాస్టల్ సిబ్బందికి కేవలం ఆదేశాలతోనే సరిపెట్టకుండా, విధి నిర్వహణలో పారదర్శకత, పర్యవేక్షణ కోసం హెచ్.పి.టి.ఎస్. యాప్ ను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోల పనితీరును ఈ యాప్ ద్వారా మరింత మెరుగుపరచడానికి వీలుకలిగింది. హాస్టళ్లలో మెనూ అమలు, పరిశుభ్రత, మరుగుదొడ్లు, తాగునీటి కల్పనపై ఏ రోజుకారోజు ఫొటోలను ఈ యాప్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల హాస్టళ్లలో పరిస్థితులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం రాష్ట్ర స్థాయి అధికారులకు కలిగింది.



**ఐవీఆర్ఎస్ సర్వేలో బీసీ హాస్టళ్లు టాప్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీ హాస్టళ్ల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించింది. రూ.వందల కోట్లు వెచ్చిస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతి అందిస్తోంది. నిధులు విడుదలతోనే చేతులు దులుపుకోకుండా, అంతిమంగా విద్యార్థులకు ఫలాలు అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే చేపట్టింది. ఈ సర్వేలో భాగంగా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి, బీసీ హాస్టళ్ల పనితీరుపై ఆరా తీయసాగింది. ఈ సర్వేలో మిగిలిన సంక్షేమ హాస్టళ్ల కంటే బీసీ హాస్టళ్ల నిర్వహణ భేషుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. 2025-26 విద్యా సంవత్సరంలో రెండు పర్యాయాలు ఐవీఆర్ సర్వే ద్వారా ప్రభుత్వం తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరించింది. గతేడాది డిసెంబర్ 26 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 26 వరకూ మొదట విడతగా, ఈ ఏడాది మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకూ రెండో విడతగా ఐవీఆర్ఎస్ సర్వేగా తల్లిదండ్రులు అభిప్రాయాలు తీసుకుంది. హాస్టల్ నిర్వహణా తీరు ఎలాగుంది... వార్డెన్ల పనితీరు... మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా..? అని మూడు ప్రశ్నలకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి సమాధానం రాబట్టారు. మొదటి విడత సర్వేలో 71.30 శాతం. రెండో విడతలో 78.20 శాతం మంది సంతృప్తి వ్యక్తంచేశారు. మిగిలిన సంక్షేమ హాస్టళ్లకంటే బీసీ హాస్టళ్ల నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రులిచ్చిన సంతృప్త స్థాయి అధికంగా ఉండడం విశేషం.

**మంత్రి సవిత నిరంతర పర్యవేక్షణతో సత్ఫలితాలు**

గత ప్రభుత్వంలో బీసీ హాస్టళ్లకు నిధులు మంజూరు చేయకపోవడమే కాకుండా పర్యవేక్షణకు సైతం నోచుకోలేకపోయాయి. జగన్ ప్రభుత్వంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రులు హాస్టళ్లను సందర్శించిన పాపానపోలేదు. మొక్కుబడిగా అయిదేళ్ల కేవలంలో ఒకట్రెండు హాస్టళ్లను సందర్శించి మమ అనిపించేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడం, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఎస్.సవితకు సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యతలు అప్పగించడంతో బీసీ హాస్టళ్ల దశ తిరిగింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లను మంత్రి సవిత సందర్శిస్తూ వస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తూ, నేరుగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, అక్కడికక్కడే వాటికి పరిష్కారం చూపుతూ వస్తున్నారు. డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలతో తరుచూ సమీక్షా సమావేశాలు నిర్వహించి, మెనూ అమలు, హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులను పరీక్షలకు సన్నదద్ధతపై దిశానిర్దేశం చేయసాగారు. అటు కూటమి ప్రభుత్వం, ఇటు మంత్రి సవిత నిరంత పర్యవేక్షణతో టెన్త్, ఇంటర్ లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు అత్యుత్తమ పలితాలు సాధించారు.

## మహిళలకు ఎటువంటి ఇబ్బందులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలి

**-గుడివాడ రూరల్ సీ. ఐ.సోమేశ్వరరావు**




గుడివాడ, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మహిళలు ఎటువంటి ఇబ్బందులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని గుడివాడ రూరల్ సీఐ. ఐ. ఎస్. ఎల్. ఆర్. సోమేశ్వరరావు కోరారు.కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పాలా శ్రీనివాస్ పర్యవేక్షణలో గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిడ్కో గృహాలవద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, సైబర్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాల నివారణ, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు మరియు అత్యవసర సమయంలో పోలీసుల సహాయం ఎలా పొందాలనే అంశాలపై వివరించామన్నారు. డైల్ 112 మరియు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ -1930 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, యువత మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార శాఖలో పారదర్శకంగా ప్రమోషన్లు, పోస్టింగులు

**ఉద్యోగులకు సమయానికి పదోన్నతులు**

**-వ్యవసాయ,సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సహకార శాఖలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 100 మంది వివిధ కేడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా, ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, పదోన్నతులు పొందిన ఉద్యోగులు విజయవాడలో వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు పదోన్నతులు త్వరితగతిన మంజూరు చేయడమే కాకుండా, పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేసినందుకు ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ప్రమోషన్లు పొందిన ఉద్యోగుల అభ్యర్థన మేరకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేక్ కట్ చేసి ఉద్యోగులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఉద్యోగులకు సకాలంలో పదోన్నతులు కల్పించడమే కాకుండా, అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో పోస్టింగులు ఇవ్వడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఉద్యోగులు సానుకూల వాతావరణంలో పనిచేసేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వారి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే సహకార శాఖలో వివిధ కేడర్ల ఉద్యోగులకు జారీ చేసిన ప్రమోషన్లలో 100 శాతం పారదర్శకత పాటించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.వి. ఫణి పేర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండేళ్లలో సహకార శాఖలో వివిధ కేడర్లలో దాదాపు 350కు పైగా ప్రమోషన్లు కల్పించబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికతో ప్రమోషన్ ప్రక్రియ అమలు చేయడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతమైందన్నారు. అలాగే మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇచ్చిన ఆదేశాలతో ప్రమోషన్లు, పోస్టింగులు అత్యంత పారదర్శకంగా అమలయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కో-ఆపరేటివ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జీసీబీవీ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి. విజయ్ కుమార్, పి. రాజశేఖర్, కృష్ణా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి. సందీప్, సహా అధ్యక్షుడు యు. రమేష్, ఏలూరు జిల్లా అధ్యక్షుడు వై. యేసు కుమార్, గుంటూరు జిల్లా కార్యదర్శి ఎస్. భావనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



విజయవాడ, మే 9 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై ఉన్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి కి దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈఓ సీనా నాయక్ సాదరంగా ఆహ్వానం పలికి, అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ దర్శన కార్యక్రమంలో మంత్రి వెంట దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ట్రస్ట్ బోర్డు సభ్యులందరూ పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేయగా, అధికారులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.

అనంతరం, మహామండపం మొదటి అంతస్తులో జరిగిన ఒక ప్రైవేట్ వివాహ వేడుకకు మంత్రి లోకేష్ హాజరయ్యారు. అక్కడ నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 12 ఏళ్ల తర్వాత ప్రత్యక్షమైన గ్రామదేవత విగ్రహం

## గూడెంపాతవీధిలో వింత ఘటన



గూడెం కొత్తవీధి,నేటి శుభోదయ,మే 9: రద్దీ ప్రాంతాల్లో పిల్లలు తప్పిపోవడం, అడవుల్లో మనుషులు దారి తప్పడం గురించి వింటుంటాం. కానీ ఓ గ్రామదేవత విగ్రహమే అదృశ్యమై, 12 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రత్యక్షమవడం అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంచలనంగా మారింది. ఈ ఘటన గూడెం కొత్తవీధి మండలం గూడెంపాతవీధి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గూడెంపాతవీధి గ్రామ దేవతగా, నాడేలి వంశస్థుల కులదైవంగా పోతురాజుబాబు విగ్రహం ఎన్నో ఏళ్లుగా గ్రామంలోని ఓ చెట్టు కింద పూజలందుకుంటూ ఉండేది. గ్రామస్తులు నిత్యపూజలతో పాటు ప్రతి ఏడాది ప్రత్యేక పండుగ నిర్వహించి మొక్కులు చెల్లించుకునేవారు.అయితే 2013 ప్రాంతంలో ఆ విగ్రహం అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఎవరైనా దొంగిలించి ఉంటారని గ్రామస్తులు భావించారు. అప్పటి నుంచి అక్కడ పూజలు, ఉత్సవాలు నిలిచిపోయాయి.ఇటీవల నాడేలి కుటుంబానికి చెందిన సూరమ్మ అనే మహిళకు వరుసగా కలల్లో పోతురాజుబాబు కనిపించి "నేను ఇక్కడే ఉన్నాను" అని చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో శనివారం నాడేలి కుటుంబ సభ్యులు పాత ప్రదేశానికి వెళ్లి వెతకగా, ఎన్నాళ్లుగానో కనిపించకుండా పోయిన పోతురాజుబాబు విగ్రహం అక్కడే కనిపించడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.వెంటనే విగ్రహాన్ని, పరిసర ప్రాంతాన్ని శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ విషయం చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించడంతో గిరిజనులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని దేవుడిని దర్శించుకుంటున్నారు. ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# మైనార్టీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుంది

**-మాజీ మంత్రి కొడాలి నాని-గుడివాడలో వైసీపీ పట్టణ మైనార్టీ విభాగం నూతన కమిటీకి కొడాలి నాని అభినందన-నూతన అధ్యక్షుడిగా ఖాదర్ బేగ్ - యువజన అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరిముల్లా బేగ్**

**-గుడివాడలో పార్టీ బలోపేతానికి నూతన కమిటీ కృషి చేయాలి.. కొడాలి నానీ**



గుడివాడ, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందనీ మాజీ మంత్రి కొడాలి నాని అన్నారు.గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసీపీ పట్టణ మైనార్టీ విభాగం నూతన కమిటీ సభ్యులను మాజీ మంత్రి కొడాలి నాని శనివారం అభినందించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పట్టణ అధ్యక్షుడిగా ఖాదర్ బేగ్, యువజన విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కరిముల్లా బేగ్ లకు వైసీపీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ, పార్టీ నేతలతో కలిసి కొడాలి నాని నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ, "గుడివాడ పట్టణంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో మైనార్టీ సోదరుల సంక్షేమానికి చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని, నవరత్నాలతో పాటు మైనార్టీల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చి ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చారనీ కొనియాడారు. ఆ విశ్వాసాన్ని కాపాడుకుంటూ ప్రతి మైనార్టీ సోదరుడి గడప వరకు పార్టీని తీసుకెళ్లాలి" అని సూచించారు. రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ మాట్లాడుతూ వైఎస్ జగన్ పాలనలోనే మైనార్టీలకు నిజమైన న్యాయం జరిగిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మైనార్టీ యువతకు పెద్దపీట వేశారన్నారు. మౌలానా ఆజాద్ తోఫెల్ ఫెలోషిప్‌లు, దుకాన్-మకాన్, షాదీ తోఫా వంటి పథకాలతో ప్రతి మైనార్టీ కుటుంబాన్ని ఆదుకున్నారనీ,ఆ మేలును మరువకుండా జగనన్న వెంట నడవాలి" అని అన్నారు.జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం అబూ మాట్లాడుతూ మైనార్టీ సోదరుల హక్కుల కోసం, అభివృద్ధి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. జగనన్న పాలనలో మనకు దక్కిన గౌరవం, పదవులు, సంక్షేమం ఏ ప్రభుత్వంలోనూ రాలేదన్నారు. గుడివాడ నూతన కమిటీ ఆ స్ఫూర్తితో పనిచేసి ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, మైనార్టీ నాయకులు రహమతుల్లా షరీఫ్, సర్దార్ బేక్, ఎస్ బి ఐ రహీం, ధనియాల పేట భాష, షేక్ సయ్యద్, జిఎస్టి భాష, సద్దాం, అడ్వకేట్ సూర్యనారాయణ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# కొండ ప్రాంతాల ప్రజలకు అండగా ఉంటాం. ఎంపీ చిన్ని

**ఎమ్మెల్యే ఎంపీస్ మీట్లో జీవో నెంబర్ 30 పై సీ.ఎం కీలక ప్రకటన**



విజయవాడ, మే 9 (నేటి శుభోదయ):- విజయవాడ గురునానక్ కాలనీలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ కేశినేని చిన్ని కొద్ది రోజుల కిందట జరిగిన ఎమ్మెల్యే, ఎంపీస్ మీట్లో జీవో నెంబర్ 30 పై జరిగిన కీలక విషయాలను తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ ముందుగా విజయవాడ నగర వాసులకు శుభవార్త తెలియజేశారు.కొద్ది రోజుల కిందట జరిగిన ఎమ్మెల్యే ఎంపీ ల సమావేశంలో జీవో నెంబర్ 30 ద్వారా 150 గజాల స్థలాన్ని రెగ్యులర్ చేయమని సీఎంను కోరినట్లు తెలిపారు. దీనికి సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే అధికారులకు సూచనలు చేయడం జరిగింది.మూడు నెలల్లోని కొండ ప్రాంతాల పోరంబోకు ప్రభుత్వ స్థలాలు లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కొండ ప్రాంతాల్లో నివసించే వారు విజయవాడలో ఎక్కువగా తూర్పు నియోజకవర్గం పశ్చిమ నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉన్నారని అలాంటి వారికి ఇది నిజంగా ఒక గొప్ప శుభవార్త అని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతల ప్రభుత్వమని మరొకసారి నిరూపణ అయిందని ఎంపీ అన్నారు.ఎన్నో ఏళ్లుగా కొండ ప్రాంతాల్లో ఉన్న వారిని ఓటు బ్యాంకు గానే చూసిన పార్టీలు ఉన్నాయి కానీ వారిని ఆదుకున్నది మాత్రం కేవలం కూటమి ప్రభుత్వమేనని ఇది ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాల్సిన విషయం అని ఎంపీ అన్నారు. త్వరలోనే 30 వేల మంది చిరకాల కోరిక సొంత ఇంటి కలను నెరవేర్చబోతున్నందుకు ఆనందంగా ఉందని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

# రైతు దగ్గర ఉన్నటువంటి ప్రతి గింజ కూటమి ప్రభుత్వం కొంటుంది.పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



విజయవాడ, మే 9 (నేటి శుభోదయ):- పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం గొల్లపూడి మార్కెట్ యార్డ్ లోని రైతుల ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అక్కడ ఉన్నటువంటి కొంతమంది రైతులు ధాన్యం కొనుగోలు సమస్యల గురించి చెప్పిన వెంటనే అధికారులతో ఫోన్ లో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు గాంధీ, కృష్ణాజిల్లా సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, గొల్లపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్ర వాసు, టిడిపి నాయకులు బొమ్మసాని సుబ్బారావు , మైలవరం ఎంసీ చైర్మన్ నవ్య శ్రీ, జిల్లా నాయకులు చింతల లక్ష్మి, బొలిశెట్టి శ్రీకాంత్, కొండపల్లి జనసేన మున్సిపాలిటీ అధ్యక్షులు, చెరుకమల్లి సురేష్, జి కొండూరు మండల అధ్యక్షులు వై ఎల్ నరసింహారావు, మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,కొండపల్లి కోఆప్షన్ సభ్యులు నాని,మండల టీడీపీ నాయకులు మురళి, జనసేన గొల్లపూడి గ్రామ అధ్యక్షులు ధర్మారావు, జనసేన నాయకులు బాబి, రాగాల నాని, , ఆదినారాయణ మూర్తి, జన సైనికులు, వీర మహిళలు పాల్గొనడం జరిగింది

# టీటీడీ బోర్డులో 'ఆ ఇద్దరి' నియామకంపై వెల్లువెత్తిన నిరసన

**-సీఎంకు వేల్పూరి శ్రీనివాసరావు బహిరంగ లేఖ**

అమరావతి, మే 9( అజయ్ నారగాని - నేటి శుభోదయ) తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి పునర్వ్యవస్థీకరణలో భాగంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పద నిర్ణయాల్లో భాగస్వాములైన వారికి ప్రస్తుత బోర్డులో మళ్ళీ చోటు కల్పించడంపై కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన శనివారం ఒక ఘాటైన బహిరంగ లేఖ రాశారు. వేల్పూరి శ్రీనివాసరావు తన లేఖలో ప్రభుత్వ ద్వంద్వ నీతిని ఎండగట్టారు. "గత బోర్డులో సభ్యుడిగా ఉన్న బీసీ నేత జంగా కృష్ణమూర్తిని తక్షణమే తొలగించిన ప్రభుత్వం, అదే బోర్డులో ఉండి మౌనంగా ఉన్న భానుప్రకాష్ రెడ్డి, ప్రశాంతి రెడ్డిలను ఏ ప్రాతిపదికన మళ్ళీ నియమించింది?" అని నిలదీశారు. బీసీ వర్గాలకు చెందిన నాయకులను అవమానిస్తూ, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్దపీట వేయడం కూటమి ప్రభుత్వ పారదర్శకతకే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన అపవిత్ర కార్యాలు, ఆలయ ఆభరణాల విషయంలో వచ్చిన ఆరోపణలపై ఈ ఇద్దరు సభ్యులు ఎందుకు నోరు మెదపలేదని శ్రీనివాసరావు ప్రశ్నించారు. వందలాది అవినీతి అక్రమాలు జరుగుతుంటే బోర్డు సభ్యులుగా అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వారు కేవలం పదవుల కోసమే పనిచేస్తూ మౌనంగా ఉన్నారని ఆరోపించారు. కనీసం హిందూ ధర్మంపై గౌరవం ఉంటే, అపవిత్ర కార్యాలు జరిగినప్పుడే వారు తమ పదవులకు రాజీనామా చేసి ఉండాల్సిందని, అలా చేయని వారు ఇప్పుడు మళ్ళీ సభ్యులుగా కొనసాగే అర్హత కోల్పోయారని స్పష్టం చేశారు. శ్రీవారి ఆలయం భక్తుల మనోభావాలకు నిలయం. ఇది రాజకీయ నాయకులకు అడ్డా కాకూడదు" అని శ్రీనివాసరావు హితవు పలికారు. బోర్డు సభ్యులకు అంతులేని అధికారాలు కట్టబెట్టడం వల్ల సామాన్య భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ఆ అధికారాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. భానుప్రకాష్ రెడ్డి, ప్రశాంతి రెడ్డిలను తక్షణమే టీటీడీ బోర్డు నుండి తప్పించాలి. గత బోర్డులో జరిగిన 100కు పైగా అవినీతి అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. లడ్డూ ప్రసాదంలో విషం కలిపిన దొంగలను గుర్తించి, వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. రాజకీయ సిఫార్సులతో కాకుండా, భక్తిభావం సేవా దృక్పథం ఉన్నవారికే బోర్డులో చోటు కల్పించాలి.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని, వివాదాస్పద వ్యక్తులకు పదవులు ఇవ్వడం ద్వారా భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయవద్దని వేల్పూరి శ్రీనివాసరావు ఈ సందర్భంగా హెచ్చరించారు. లేనిపక్షంలో కాపు పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త నిరసనలు చేపడతామని తెలిపారు.

# పి. ఎ. సి. ఎస్. సొసైటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని పని చేస్తోందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం పెడన మండలం దావోజిపాలెం లో 20లక్షలతో నిర్మించనున్న పి. ఎ. సీ. ఎస్. భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రైతులు సులభంగా రుణాలు పొంది, వ్యవసాయం అభివృద్ధి చెందాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. దావోజిపాలెం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మితం కాబోతున్న ఈ భవనం రైతుల సమస్యలకు పరిష్కారం కల్పించడంతో పాటు సహకార రంగాన్ని మరింత బలపరుస్తుంది" అని తెలిపారు.

# గన్నవరం నియోజకవర్గంలో 123 మంది లబ్ధిదారులకు రూ.77,47,637 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**-గత సార్వత్రిక ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉన్న 55 మంది దరఖాస్తుదారులకు కూడా నేడు ఆర్థిక సాయం అందజేత**



గన్నవరం, మే 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నిరుపేదలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శనివారం లబ్ధిదారులకు అందజేశారు. గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 123 మంది లబ్ధిదారులకు రూ.77,47,637 విలువైన చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో గత సార్వత్రిక ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు నుంచి పెండింగ్‌లో ఉన్న 55 మంది లబ్ధిదారులకు కూడా ఈరోజు చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. గన్నవరం మండలానికి చెందిన 43 మందికి రూ.21,55,315, బాపులపాడు మండలానికి చెందిన 30 మందికి రూ.19,04,665, ఉంగుటూరు మండలానికి చెందిన 13 మందికి రూ.8,88,701, విజయవాడ రూరల్ ప్రాంతానికి చెందిన 35 మందికి రూ.27,42,596, ఇతర ప్రాంతాలకు చెందిన ఇద్దరికి రూ.56,360 మొత్తాన్ని పంపిణీ చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పీహెచ్‌సీ, సీహెచ్‌సీ కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గన్నవరంలో గౌడపేట, సాలిపేట, చెంచూల కాలనీ, ఎస్సీ కాలనీలలో ప్రయోగాత్మకంగా ఇంటింటికీ వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రూ.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సీహెచ్‌సీ కి త్వరలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని చెరువుల పూడిక మట్టిని పేద ప్రజలు తమ ఇళ్ల స్థలాల మెరక కోసం, రైతులు తమ వ్యవసాయ భూముల అభివృద్ధికి వినియోగించుకోవచ్చని సూచించారు. కేవలం లోడింగ్ ఛార్జీలు మాత్రమే చెల్లించి ఎటువంటి అక్రమాలకు తావులేకుండా మట్టిని వినియోగించుకోవాలని కోరారు. గతంలో జరిగిన మట్టి మాఫియా అక్రమాలకు ఈ ప్రభుత్వం పూర్తిగా అడ్డుకట్ట వేసిందని స్పష్టం చేశారు. నిరుపేదల వైద్య అవసరాల కోసం తక్షణమే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, ఎన్.ఎస్.పి లెఫ్ట్ మెయిన్ కెనాల్ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, దొంతు చిన్నా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పాలడుగు మల్లికార్జునరావు, బోడపాటి రవి, కుందేటి చంద్రశేఖర్, బెజవాడ నాగేశ్వరరావు, కొసరాజు సాయిరాం, మేడేపల్లి రమ, చల్లగుల్ల సందీప్, బుస్సే నాగప్రసాద్, చల్లగాలి సునీల్, కలతోటి శ్రీనివాసరెడ్డి, బేతాళ ప్రమీలా రాణి, మాదు శివరాం ప్రసాద్, అట్లూరి నాని, పోతినేని రామకృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, సూరిబోయిన రాంబాబు, బండి భాస్కర్, వేగే కృష్ణారావు, తూమాటి సాంబశివరావు, కడియాల రాజశేఖర్, కొల్లూరు చంద్రకాంత్ మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా లో సరిపడ గ్యాస్ నిల్వాలు

**జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ.**



పాడేరు, నేటి శుభోదయ, మే 9 :జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ శ్రీమతి తిరుమాని శ్రీపూజ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సరఫరాపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు.జిల్లాలో సరిపడ గ్యాస్ సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఎటువంటి కొరత లేదని ఓటీపీ ఉన్నవారికి ప్రతిఒక్కరికి పంపిణీ, గ్యాస్ బుక్ చేసుకుని, తమ మొబైల్ ఫోన్‌కుఓటీపీ వచ్చిన వినియోగదారులందరికీ ఖచ్చితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వినియోగదారులకు సూచన, ఓటీపీ వచ్చిన ప్రతి ఒక్కరూ నిశ్చింతగా తమ గ్యాస్‌ను డెలివరీ తీసుకోవాలని, పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ వివరించారు.గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

# మహిళల రక్షణే పోలీసుల ప్రాధాన్యత

**తాడిపత్రి అదనపు పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ కుమార్ చౌదరి**

**పెద్దవడుగూరు మే 09 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ**



నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన కల్పించడం పోలీసు శాఖ ముఖ్య ఉద్దేశమని తాడిపత్రి అదనపు పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ కుమార్ చౌదరి పేర్కొన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శనివారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో మహిళల భద్రత, స్త్రీ రక్ష పోర్టల్, శక్తి బృందాల సేవలు, గంజాయి నియంత్రణ మరియు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, మరియు బాల్య వివాహాల వంటి సామాజిక అరిష్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అపరిచితులకు బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం పంచుకోకూడదని హెచ్చరించారు. ప్రయాణాల్లో ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేధింపులు ఎదురైతే భయపడకుండా వెంటనే



పోలీసులను సంప్రదించాలని కోరారు. స్త్రీల రక్షణ కోసం ప్రభుత్వం కల్పించిన పోక్సో చట్టం, ఆస్తి హక్కుల గురించి వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో వెంటనే 112 నంబరుకు ఫోన్ చేయాలని లేదా స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. అనంతరం మహిళలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామసుబ్బయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఆంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, వెలుగు విభాగం అధికారి వెంకటరామిరెడ్డి, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు వెంకటలక్ష్మి, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు మరియు మండల మహిళలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదం సభవిస్తే ఏమి చేయాలో మాక్ డ్రిల్ ద్వారా ప్రదర్శన

**-జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు**




గుడివాడ, మే 9 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో సేక్రెడ్ హార్ట్ (అమెరికన్) హాస్పిటల్‌లో మాక్ డ్రిల్ అగ్నిప్రమాదం వస్తే ఏం చేయాలి ఎక్కడికి పరుగెత్తాలి రోగులను ఎలా కాపాడాలి? --- ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకే శుక్రవారం గుడివాడ సేక్రెడ్ హార్ట్ హాస్పిటల్‌లో అగ్నిమాపక శాఖ రంగంలోకి దిగింది.వేసవి తాపం పెరిగిన నేపథ్యంలో విద్యుత్ వినియోగం అమాంతం పెరిగిపోతోంది. దీంతో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదాలు చోటుచేసుకునే ప్రమాదం పొంచి ఉందని అగ్నిమాపక అధికారులు హెచ్చరిస్తున్నారన్నారు. ముఖ్యంగా హాస్పిటళ్లలో ఏసీలు, జనరేటర్లు, విద్యుత్ వైరింగ్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ హైడ్రెంట్ల వినియోగంపై సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. నిజమైన అగ్నిప్రమాద పరిస్థితిని పోలిన మాక్



డ్రిల్ నిర్వహించి --- రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాల వినియోగం --- ఇవన్నీ ప్రాక్టికల్‌గా చూపించారు. సిబ్బంది కూడా చురుకుగా పాల్గొని పరికరాల వినియోగంలో శిక్షణ పొందారు.అగ్నిప్రమాదం కనిపించిన వెంటనే 08674-242299 లేదా టోల్ ఫ్రీ నంబర్ 101కు వెంటనే సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు హాస్పిటళ్లు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాల్లో క్రమం తప్పకుండా జరిగితే అగ్నిప్రమాదాల్లో జీవన నష్టాన్ని చాలావరకు నివారించవచ్చని అధికారులు స్పష్టం చేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ అంజనేయులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, హాస్పిటల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 ఫెడరేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 ఫెడరేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ జన్మదిన వేడుకలు, యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా కేక్ కట్ చేశారు. తదుపరి ప్రతి సభ్యుడు ఆయనకు ఆత్మీయ ఆలింగనంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫెడరేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు మన జర్నలిస్టుల మధ్య ఉన్న సమన్వయం, స్నేహభావాన్ని చాటి చెబుతాయని తన జన్మదిన వేడుకలలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, కోశాధికారి వేములకొండ రమేష్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, టీబీజేఏ జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, ప్రధాన కార్యదర్శి నల్ల రాకేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మధు పులిపాటి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కళల జాతర సాంస్కృతిక పోటీలు ప్రారంభం.

కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే09హనుమకొండ పట్టణంలో చేతన కళా వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే కాకతీయ కళల జాతర సాంస్కృతిక పోటీలను కె యు.హ్యూమానిటీస్ బిల్డింగ్ లో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కె యు.ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి, కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు డాక్టర్.చిర్ర రాజు గౌడ్, ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్, దార దేవేందర్, పోటీల నిర్వహకుడు జూపాక శివతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్. మామిడాల ఇస్తారి మాట్లాడుతూ కాకతీయుల చరిత్ర చాలా గొప్పదని, జానపద కళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశంలోనే వరంగల్ సంస్కృతి సాంప్రదాయాలకు కు చాలా ప్రత్యేకమైనటువంటి ప్రాముఖ్యత ఉందని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ వల్ల వరంగల్ వైభవము దేశ నలుమూలల వ్యాప్తి చెందుతుందన్నారు. కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి కొనసాగుతున్న కలలను బ్రతికించుకుందామని, కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాటల రచయిత వడాల శ్రీనివాస్ రెడ్డి, రంజిత్, నమస్తే జ్యోతి బ్యూరో చీఫ్ చల్లా రాజిరెడ్డి, దేవేందర్, వెంకటేష్, రాజేష్, మచ్చ రాజు,క్రాంతి, పోటీల న్యాయ నిర్ణేతలు చాగంటి మంజుల, వెన్నెల శ్రీనాథ్,మా ఊరి మల్లేష్, వెల్సన్, వ్యాసరచన, చిత్రలేఖనము పోటీలలో పాల్గొనే విద్యార్థులు,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సనుగోముల శ్యాంసుందర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రచార కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు




తెలంగాణ / రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలంఈ నెల 10 వ తేదీన జరగబోయే ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని ఫరూఖ్ నగర్ మండలం కమ్మదనం గ్రామంలో చలో పేరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్ ను విడుదల చేసి గోడకు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ముకుంద రెడ్డి, జాకారం కృష్ణ, వెంకటయ్య, కురువ యాదయ్య, గోపాల్, రాజేష్, జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## కన్నుల పండుగగా ధ్వజస్థంభం , గంగమ్మ , పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : , మే 9 : కారేపల్లి మండల పరిధిలోని లింగం బంజర- రామలింగాపురం లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జీవ ధ్వజ యంత్ర పుణప్రతిష్ఠ,గంగమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు . సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ,నిర్వాహక కమిటీ , ప్రముఖ పురోహితుడు బ్రహ్మ రాజు అచ్యుత రామారావు శర్మతో కలిసి వేద పండితులు నాగసాయి శర్మ,కిరణ్ కుమార్ శర్మ,ఆదిత్య శర్మ,రాము శర్మలు మూడు రోజులపాటు ప్రతిష్ఠ కార్యక్రమ ప్రత్యేక పూజలు శాస్త్రోతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ,కర్మణ, పుణ్యాహవచనం, గర్తన్యాసము,జీవద్వాజ యంత్రస్థాపన,ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్టాపన, పూర్ణహుతి,మండప ఉద్వాసనలు,ఆశీర్వచనము కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు లింగం బంజార,రామలింగాపురం గ్రామస్తులతో పాటు సమీప గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు.

## మాతృమూర్తుల సేవలు అమోఘం మస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు పాల్గొన్న దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



కుత్బుల్లాపూర్ మే 08 రవీంద్ర భారతిలో మాతృమూర్తుల సేవలు అమోఘం మస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దివ్యాంగులు కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని ప్రసంగించారుతెలంగాణ మస్క్యులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టీఎండీఏ) పదో వార్షికోత్సవం అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కండర క్షీణిత వ్యాధితో బాధపడుతున్న బాధితులకు సేవలు అందిస్తున్న మాతృ వయసు పైపడుతున్న లెక్కచేయకుండా శక్తి శ్రమిస్తున్న తమ బిడ్డలకు రాత్రింబవళ్లు అండగా నిలుస్తున్న తల్లులు అసమాన త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి 1116 నగదు బహుమతితో పాటు చీర శాలువాతో విశిష్ట అతిధుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. భాషా సంస్కృతి శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ మాతృమూర్తి సేవలను ప్రపంచానికి సాటి చెప్పటం గొప్ప విషయమని ఆ తల్లులఆరోగ్యం బాగుండాలని ఆకాంక్షించారు ప్రభుత్వం ఎప్పుడు కూడా దివ్యాంగులకు అండగా ఉంటుందని ప్రభుత్వ పథకాల్లో తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు మొదట ప్రాధాన్యతను ఇస్తామని ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా తల్లులను సత్కరిస్తున్నామని తీవ్ర వైకల్యం కలిగిన బాధితులకు ప్రత్యేక సదుపాయాల కోసం 16 ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు ప్రభుత్వం జీవో నెంబర్ వన్ జారీ చేసినప్పటికీ ఇంకా అమలు కాలేదన్నరు. ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న ఎన్ పి డి ఓ జాతీయ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు ఎన్.పి.ఆర్.డి ఇండియా జాతి అధ్యక్షులు తుడుము రాజేందర్ వెన్నుముక బాధితుల సంఘం స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ షఫీ మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా కేర్ టేకర్ అలవెన్స్ కింద నేలకు 15000 పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో టిఎండిఏ ప్రతినిధులు కత్తుల బాలకృష్ణ గట్టు వినోద్ కుమార్, రమేష్ యాదవ్, అనురాధ, ఆకుతోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే

మంత్రిని భర్తరఫ్ చేయాలి,అధికారులను సస్పెండ్ చేయాలనీ డిమాండ్



మాగనూర్ మే 9: :మాగనూరు మండల కేంద్రంలోని పెద్ద వాగు నుండి రాఘవ కన్స్ట్రక్షన్ సంబంధించిన కంపెనీ వారు వాగు నుండి అక్రమ ఇసుకను తీసుకెళ్లడాన్ని మక్తల్ మాజీ శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి శనివారం అడ్డుకొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించ డంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక పర్మిషన్లు అడిగితే ఇక్కడ ఉన్నటు వంటి మండల తాసిల్దార్ గాని ఎవరు కూడా వారికి పర్మిషన్ ఇయ్యకుండగా ఇబ్బందుల గురి చేస్తూ వారి యొక్క ఇంటి నిర్మాణాన్ని పరోక్షంగాఅడ్డుకుంటున్నారనీ మండిపడ్డారు. ఇంటి లబ్ధిదారులు అనుమతులతో ట్రాక్టర్లతో ఐదుకు తీసుకుపోతుంటే పోలీసులు కేసులు చేస్తున్నారని కానీ ఎ లాంటి పరిమితులు లేకుండా విచ్చలవిడిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించినటువంటి రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీవారు ఇష్టానుసారంగా ఇసుక తరలించడం పైన ఇక్కడ ఉన్నటువంటి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా వారికి సహకరిస్తున్నారనీ అన్నారు. అధికారులు కడుపుకు ఏమి తింటున్నారని మండిపడ్డారు. దీనిపైన ప్రస్తుత మక్తల్ శాసనసభ్యులు మంత్రి వాకిటి శ్రీహరి వారికి సహకరిస్తూ నిమ్మకు నిరుత్తనట్లు వ్యవహరిస్తున్నారనీ విమర్శించారు. ఇలాంటి అరాచకాన్ని చూస్తూ ఊరుకోనని ఎంతటి చర్య కైనా పాల్గొంటారని చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఇలా అక్రమ వనరులను తరలించకుపోయే వారికి సహకరించినటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని, మంత్రి వాకిటి శ్రీహరి నీ వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక ను తీస్తున్నటువంటి హిటాచి ఆయన పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట మే 9:వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు ఏర్పాటు చేయా లని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను అధికారులను ఆదేశించారు. శనివారం ధన్వాడ మండలంలోని మందిపల్లి , అప్పంపల్లి మరికల్ మండలంలోని తీలేరు, మద్దూరు మండ లంలోని పల్లె గడ్డ తాండ గుండుమాల్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సేకరించిన వరి ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను నిల్వ చేసేందుకు షెడ్డు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు సౌకర్యాలను చూశారు. ఆయా కేంద్రాల నిర్వహణ, టర్పాలిన్ల లభ్యత, అవసరమైన హమాలీలను అందుబాటులో ఉంచుకోవా లన్నారు. గన్నీ బస్తాలు, ఇతర ఏమైనా తక్కువ అయితే వాటిని తెప్పించు కోవాలని కొనుగోలు కేంద్రాల ఇన్ ఛార్జ్ లను ఆదేశించారు.

## సూర్యాపేట జిల్లాకు బి.ఎన్ పేరు పెట్టాలి

-బి.ఎన్ 18వ వర్ధంతి సందర్భంగా ఎంసీపీఐ(యూ) నాయకుల డిమాండ్



శేరిలింగంపల్లి, మే 09 మియాపూర్ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ(యూ) పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్) పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ఎంసీపీఐ(యు) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి.ఎన్ 18వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ ముజఫర్ అహమ్మద్ నగర్ పార్టీ కార్యాలయంలో బి.ఎన్ చిత్రపటానికి ఎంసీపీఐ(యూ) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నిజాం-రజాకార్ పాలనకు వ్యతిరేకంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బి.ఎన్ విరోచితంగా నడిపించారని అన్నారు. భూస్వాములు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యం తీసుకువచ్చి వెట్టి చాకిరి నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమి పంపిణీ, మూడు వేల గ్రామాలలో స్వరాజ్య పాలన సాధ్యమైందన్నారు. బి.ఎన్ రెండు సార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు ఎంపీగా ప్రజలకు సేవలందించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. 1997లో సూర్యాపేటలో నిర్వహించిన మహాసభ సామాజిక న్యాయ ఉద్యమానికి పునాది అయిందన్నారు. తెలంగాణ ప్రజలు “తెలంగాణ చేగువేరా”గా పిలిచే భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును సూర్యాపేట జిల్లాకు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని, పాఠ్యాంశాలలో ఆయన జీవిత చరిత్ర చేర్చాలని, హైదరాబాద్ లో 25 ఎకరాల్లో వీర తెలంగాణ సాయుధ పోరాట స్మృతివనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కళావతి, అంగడి పుష్ప, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి, జి.శివాని, ఎం.డి రజియా బేగం, టీ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాలకు హార్దిక శుభాకాంక్షలు

-నూతన బాధ్యతలలో ప్రజాసేవకు కృషి చేయాలని ఆకాంక్ష..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 09: తెలంగాణ రాష్ట్రంలోని వివిధ సహకార, సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లు, సంస్థలకు నూతనంగా చైర్మన్లుగా నియమితులైన నాయకులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా వర్గాల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధి కోసం వారు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన వారిలో బస్వరాజ్ శ్రీనివాస్ (బాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్), దాసరిరాజు అజయ్ కుమార్ (వాషర్మెన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్), మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్ (గీతకార్మికుల కార్పొరేషన్ చైర్మన్), దొంగారి వెంకటేశ్వర్లు (పెరిక సహకార కార్పొరేషన్ చైర్మన్), సంగా వెంకటరాజం (మేర సహకార కార్పొరేషన్ చైర్మన్), గట్టు తిమ్మప్ప (వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్), బొమ్మ శ్రీరామ్ (మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్), ఎం. రఘునాథ్ యాదవ్ (యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్), గుంజ రేణుక నారాయణ (వడ్డెర సహకార కార్పొరేషన్ చైర్మన్), దూడెం వెంకటరమణ (చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్) ఉన్నారు. అదేవిధంగా బండి రమేష్ (కమ్మ కార్పొరేషన్ చైర్మన్), గూడూరు శ్రీనివాస్ (పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్), సీహెచ్ బాలరాజు (భట్టరాజు కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్), జువ్వాది నర్సింగ్ రావు (వెలమ కార్పొరేషన్ చైర్మన్), కొల్లె సరిత (గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్), చరణ్ కౌశిక్ యాదవ్ (లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్), ప్రొఫెసర్ వెంకటనారాయణ (తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్), సూదిని రామిరెడ్డి (తెలంగాణ గ్రామ పంచాయతీ ట్రైబ్యునల్ చైర్మన్)లకు కూడా అభినందనలు వెల్లువెత్తాయి. గ్రామపంచాయతీ ట్రైబ్యునల్ సభ్యులుగా నియమితులైన నగులూరి కృష్ణకుమార్, బూసా వేణుగోపాల్‌లకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ సముచిత అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## దేశ ప్రధాని నరేంద్రమోదీ సభను విజయవంతం చేయండి -బిజెపి రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్ర నగర్,: సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించే దేశ ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కాటేదాన్ లోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వస్తున్న సందర్భంగా ప్రధానికి భారీ ఎత్తున కనీవిని ఎరుగని రీతిలో స్వాగతం పలకాల్సిన అవసరముందన్నారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం మైలర్దేవ్ పల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున 30 బస్సులు 150 కార్లు 3000 పైగా జన సమీకరణతో బయలుదేరాలని కోరారు. ఈ సభకు వెళ్లే ప్రతి ఒక్కరూ సమయానికల్లా వాహనాల వద్దకు చేరుకోవాలన్నారు. అదే విధంగా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుచ్చి రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ,ఎల్ వీ రెడ్డి, పృథ్వీరాజ్, బొల్ల రామకృష్ణ, కృష్ణ జయంతి, అంజమ్మ, ఎం డీ .షకీల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం లో చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్ లావణ్య రామకృష్ణ




)ఫరూక్ నగర్ మండలం అన్నారం గ్రామంలో సర్పంచ్ లావణ్య రామకృష్ణ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ... ఎండలు భారీ స్థాయిలో ఉండడంతో ప్రజల్లో దాహార్తికి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ లావణ్య రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శివశంకర్ వార్డ్ సభ్యులు ప్రశాంత్ శ్రీశైలం యాదయ్య మరియు గ్రామ సిబంది పాల్గొనడం జరిగింది....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే..



వనపర్తి ఎప్రిల్ 9. వనపర్తి జిల్లాలో జరిగిన పలు వివాహ వేడుకలకు శనివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు . వనపర్తి పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కరాటే బాలస్వామి కుమారుడు బాలరాజు వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని లక్ష్మీ శ్రీనివాస కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన నందకుమార్ పరిణి, హిందూ గార్డెన్ లో నిర్వహించిన హైమావతి అడ్మిషన్ పేర్ల వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోయ వెంకటేష్ తమ్ముడు వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా పెద్దమందడి మండలం చీకరు చెట్టు తండా కు చెందిన గోవిందు నాయక్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. చీకరుచెట్టు తాండాకు చెందిన హనుమంతు నాయక్ కుమార్తె , నూన్ సావత్ శంకర్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు. కొత్తకోట పట్టణంలోని బిపిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన తాసిల్దార్ నాగరాజు కుమారుడు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తకోట పట్టణంలోని ఆనంద్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన బలిసిపల్లి గ్రామానికి చెందిన గౌని విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెబ్బేరు మండలం వల్లపు రెడ్డి రాంరెడ్డి ఫంకన్ హాల్లో నిర్వహించిన కురుమయ్య కుమారుడు శంకర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి స్వీయ జనగణన, విద్యా వారోత్సవాలపై ప్రత్యేక దృష్టి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే09:వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనగణన, విద్యా వారోత్సవాల నిర్వహణపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. స్వీయ జనగణనకు ఒక్కరోజే గడువు మిగిలి ఉన్నందున ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వీయ గణనలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, జిల్లాలో జనగణన స్వీయ నమోదు ప్రక్రియను సోమవారం సాయంత్రం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యా వారోత్సవాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమ్మర్ క్యాంప్‌లను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ వారంలో సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ను ఆదేశించారు. అకాల వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు, నిల్వ సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ధాన్యం సేకరణ అనంతరం వెంటనే మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ వ్యవస్థలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, డిసిఓ సంజీవ రెడ్డి,పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, విద్యాశాఖ, మునిసిపల్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ...

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం

ప్రతి గ్రామంలోని ధాన్యం, మొక్కజొన్న మద్దతు ధరతో పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం

ధరణి సమస్యల పరిష్కారానికే భూ భారతిని తీసుకొచ్చాం

తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి





తిరుమలాయపాలెం, మే 09:ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్‌లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు.గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతిని తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు.రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు.గతంలో పంట కొనుగోళ్లు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూ తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## పని హక్కును హరిస్తున్న మోదీ ప్రభుత్వం కొత్త నిబంధనలతో ఉపాధి దూరం

-ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించిన వ్యకాస కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా,కారేపల్లి: మే 9 : కేంద్రంలోని మోడి ప్రభుత్వం రాజ్యాంగ బద్ద పని హక్కును హరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. శనివారం కారేపల్లి మండలం ఎర్రబోడు లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యకాస బృందం సందర్శించింది. కూలీలలో వ్యకాస నేతలు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారాల తరబడి వేతనాలు అందటం లేదని, రెండు సార్లు ఫోటో విధానంతో ఇబ్బందులు పడుతున్నట్లు కూలీలు తెలిపారు. కూలీలకు సమస్యలు, డిమాండ్లతో కూడిన కరపత్రాలను పంపిణి చేశారు. ఈసందర్బంగా వ్యకాస నేత కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎనఆరఈజీఎస్ ను వీబీజీరాంజీ గా పేరు మార్చటంతో పాటు నిధులలో కోత విధించిందన్నారు. ఉపాధి నిధులలో కేంద్రం 60 శాతం ఇస్తామని మిగతాది 40 శాతం ఇవ్వాలని షరతులతో లక్ష్యం నీరుగారే పరిస్థితి వచ్చిందన్నారు. రోజు వారి కూలీ రూ.307 ఇవాల్సి ఉండగా ప్రస్తుతం రూ.150 కూడా పడటం లేదన్నారు. పని ప్రదేశాలలో టెంట్, నీరు, మెడికల్ కిట్స్ కల్పించటం లేదన్నారు. కూలీలకు ప్రమాధ భీమా కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని ప్రమాదానికి గురైతే రూ.10 లక్షలు సాయం అందించాలన్నారు. ఉపాధి పనులను 200 రోజులకు పెంచి రూ.600 వేతనం, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలందరికి ఇస్తానన్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పధకం సమస్యలపై ఈనెల 15న ఖమ్మం కలెక్టర్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కరపటి సీతారాములు, బోజడ్ల యాదగిరి, చరప వీరస్వామి, నర్సింగ్ సత్యనారాయణ, దుప్పెల్లి శ్రీనివాస్, కల్తి భద్రయ్య, కనికరపు వెంకన్న, లక్ష్మణ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ రావు గారు నాలుగు అంశాలపై దృశ్య శ్రవణ సమావేశం నిర్వహించినారు.

దీనిలో ముఖ్యంగా అగ్రి స్టాక్ లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం

జనాభా గణన, ధాన్యం కొనుగోలు మరియు విద్యా వారోత్సవాల నిర్వహణ మీద మీద వారు ఆదేశించడం జరిగింది.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 9: దీనిపై వీసీలో 4 కీలక అంశాలపై జిల్లా పురోగతి వివరించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్వీసీలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ,1. సెన్సెస్ 2027 – స్వీయ జనగణన: జిల్లాలో ఇప్పటివరకు 9,631 మంది స్వీయ గణన పూర్తి చేశారు. మే 11 నుండి జూన్ 9, 2026 వరకు 30 రోజుల పాటు గృహ గణన నిర్వహిస్తాం. ప్రతి గృహాన్ని లెక్కించేందుకు 1,954 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో పని చేస్తారు.2. విద్యా వారోత్సవాలు: మే 11 నుండి ప్రారంభమయ్యే విద్యా వారోత్సవాలను విజయవంతం చేసేందుకు రోజువారీ కార్యక్రమాలు నిర్వహించాలి. సోమవారం ఎల్.బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశానికి జిల్లా నుండి 400 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఏఎంసీ సభ్యులను బస్సుల ద్వారా హైదరాబాద్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించాము.3. అగ్రి స్టాక్ – రైతుల రిజిస్ట్రీ: "ప్రతి రైతు అగ్రి స్టాక్‌లో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలి. నమోదైన రైతులకు 11 అంకెల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇస్తాం. దీనివల్ల ప్రభుత్వ పథకాలు నేరుగా, సులభంగా అందుతాయి" అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2,11,434 మంది రైతులు నమోదు చేసుకున్నారని, ఇంకా 1,01,505 మంది రైతులు నమోదు చేసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.4. రబీ 2025-26 వరి కొనుగోళ్లు: ప్రస్తుత తేదీ వరకు జిల్లాలో 2,06,977 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశాం. అందులో 1,64,747 మె.ట.లకు ఆాదీ ఎంట్రీలు 80% పూర్తయ్యాయి. 1,51,330 మె.ట.లకు ట్రక్ చిట్లు 92%, 1,44,893 మె.ట.లకు మిల్లర్ అంగీకారాలు 96% పూర్తయ్యాయి. రైతులకు మీరా కింద 1,44,039 మె.ట.లకు రూ.344.11 కోట్లు చెల్లించాం."పెండింగ్‌లో ఉన్న ఆాదీ ఎంట్రీలు, ట్రక్ చిట్ రూపందించడం , మిల్లర్ అంగీకారాలను ప్రాధాన్యతతో పూర్తి చేసి రైతులకు మద్దతు ధర చెల్లింపులు త్వరితగతిన జరిపించాలి" అన్ని విభాగాల అధికారులు, తహసీల్దార్లు, సివిల్ సప్లైస్, ఐ=ఐూ, ఐజూ,్రాజ బాధ్యులకు సూచించారు.వర్షాల నేపథ్యంలో అన్నిృాజ కేంద్రాల్లో తార్పాలిన్లు అందుబాటులో ఉంచి, తూకం వేసిన సంచులు, ధాన్య నిల్వలను వర్షం నుంచి రక్షించాలని, రైతులు కూడా ధాన్యం కుప్పలను తార్పాలిన్లతో కప్పుకోవాలని, ఉరుములు–మెరుపుల సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ వి విక్టర్ , డీఆర్డీఓ, డీసీఓ, వ్యవసాయ, విద్యా, సివిల్ సప్లైస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరువు మట్టితో రైతులకు పంటలు అధిక దిగుబడులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి :మే 9 :రైతులు ప్రధానంగా అధిక దిగుబడుల కోసం చెరువు మట్టి పంట పొలాల్లో వినియోగిస్తే భూమిలో పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అప్పాయిగూడెం చెరువు నందు ఇరిగేషన్ శాఖ రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వమాట్లాడుతూ వ్యవసాయ భూములలో చెరువు మట్టిని వేసుకోవడం వల్ల పోషకాలు పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని వారు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ బి వెంకట్ నాయక్ ఇరిగేషన్ ఏఈ నాగయ్య అప్పారావు అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, ఏఈవో మున్ని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ కుట్ర.

- అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు.
- కోర్టు విచారణను కేసుగా చూపిస్తూ బిఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం.
- కోర్టు ఆదేశించింది విచారణ మాత్రమే.. కేసు నమోదు కాలేదు.
- ప్రతిపక్ష హోదాను నిర్వహించడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం.
- కేవలం కేసులు నమోదు చేయించడంలో బిజీ బిజీ.
- జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అడ్వకేట్ కే. గోపాల్.



తాండూర్: తాండూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జరిగిన ఘటనలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ కుట్ర మాత్రమేనని, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీయడానికి బిఆర్ఎస్ నాయకులు కంకణం కట్టుకున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి అడ్వకేట్ కే. గోపాల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు తమపై నమోదైన నాన్–బెయిలబుల్ కేసుల నుంచి బయటపడేందుకే కౌంటర్ బ్లాస్ట్ వ్యూహంలో భాగంగా ప్రైవేట్ కంప్లైంట్ దాఖలు చేశారని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ రోజున మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అనుచరులతో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితులు సృష్టించారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులతో అకారణంగా ఘర్షణకు దిగడమే కాకుండా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై దాడికి కూడా ప్రయత్నించారని పేర్కొన్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన పోలీసులపై సైతం బీఆర్ఎస్ కార్యకర్తలు భౌతిక దాడులకు పాల్పడ్డారని చెప్పారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని, అదే ప్రధాన సాక్ష్యమని వెల్లడించారు. ఈ ఘటనపై అప్పటి పట్టణ సీఐ సంతోష్ సహా పోలీసుల ఫిర్యాదుతో మాజీ ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇది కేసు నమోదు కాదు.. కేవలం విచారణ దశ మాత్రమే.తాండూరు కోర్టులో బీఆర్ఎస్ శ్రేణులు దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదుపై స్పందించిన అడ్వకేట్ గోపాల్.. కోర్టు కేవలం విచారణ జరపాలని మాత్రమే పోలీసులకు ఆదేశించిందని స్పష్టం చేశారు. ఇది సాధారణ న్యాయ ప్రక్రియలో భాగమేనని, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై కేసు నమోదైందని ప్రచారం చేయడం తప్పుదారి పట్టించడమేనన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తక్కువ కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అభివృద్ధిని, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు.ఫలితంగా ఎమ్మెల్యేపై పెద్ద నేరం జరిగినట్లు బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని అన్నారు. ఒక అబద్ధాన్ని పదే పదే చెబితే అది నిజమవుతుందనే గోబెల్స్ విధానాన్ని బిఆర్ఎస్ నాయకులు అనుసరిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్షం రాజకీయ కుట్రలు, కేసుల రాజకీయాలకే పరిమితమైందని మండిపడ్డారు. తాండూరు ప్రజలు రాజకీయ వాస్తవాలను గుర్తించగలరని, ఇలాంటి కుట్రలను తిరస్కరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా కేసుకు సంబంధించి"చట్టపరంగా ఎదుర్కొనేందుకు సిద్ధం"ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, న్యాయవ్యవస్థపై కాంగ్రెస్ పార్టీకి పూర్తి విశ్వాసం ఉందని అడ్వకేట్ కే. గోపాల్ తెలిపారు. తమపై వచ్చిన ఆరోపణలను చట్టపరంగా ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. "సత్యమే చివరకు విజయిస్తుంది" అని పేర్కొన్నారు.

## జనగణన పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రచార రథం.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

జనగణన సందర్భంగా పూర్తి సమాచారం ఇచ్చి సహకరించండి.

జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి.



జనగణనకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. జనగణన అన్ని రకాల అభివృద్ధికి ముఖ్యమని, జనగణలో ప్రతి కుటుంబం వారి వివరాలను తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు.2027 జన గణనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మొదటి విడత సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేపట్టడం జరిగిందని, అది ఈ నెల 10 తో ముగుస్తుందని, ఈ నెల 11 నుండి హౌస్ లిస్టింగ్, జనగణన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, జనగణనకు జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని, ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వచ్చి జనాభా



వివరాలు సేకరిస్తారని, ఇందుకు జిల్లాలోని ప్రజల ందరూ సరైన, పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. జనాభా వివరాల సేకరణ కేవలం జనాభా లెక్కలకు ఉదేశించి మా త్ర మే న ని కలెక్టర్ స్పష్టం చేశారు. జనగణనలో ఇండ్లకు సంబంధించిన వివరాలతో పాటు, కుటుంబాల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన ప్రచార రథం జిల్లాలోని 33 మండలాల పరిధిలో పర్యటించి జనగణన పై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ జనగణనకు సహకరించాలని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సి పి ఓ శ్రీనివాస్ నాయక్ ,జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

